PRGI Regd. No : APTEL/26/A0819

నేటిపత్రిక

# ప్రజాసీమ

జాతీయ తెలుగుదినపత్రిక

ప్రచురణ : వైయస్ఆర్ కడప జిల్లా | సంపుటి : 01 | సంచిక: 128 | 22 శనివారం ఆగస్టు 2026 | పేజీలు : 08 | వెల: 02

Circulated At YSR Kadapa, Annamayya, Vijayawada, Tirupathi, Chittor, Kurnool, Nandyal, Ananthapur, Puttaparthi, SPSR Nellore, VIshakapatnam, East Godavari, West Godavari

విలేకరులు కావలెను.

నిజాన్ని నిర్భయంగా ప్రచురిస్తూ పత్రికా రంగంలో కొత్త ఒరవడిని సృష్టిస్తున్న నేటి దినపత్రిక ప్రజాసీమ పత్రికలో పనిచేసేందుకు నియోజకవర్గ ఇన్‌చార్జులు, మండల విలేకరులు కావలెను

సంప్రదించవలసిన నెంబర్లు

8074596109, 9676747256

## దేశంలో పెరుగుతున్న స్వైన్ ఫ్లూ...

### కేంద్ర ఆరోగ్య మంత్రి జేపీ నడ్డా సమీక్ష



- జాతీయ స్థాయి సన్నద్ధత, నివారణ చర్యలపై నడ్డా సమీక్ష
- నిరంతర నిఘా, వ్యాధి వ్యాప్తి నిరోధక చర్యలను సమీక్షించిన నడ్డా
- వ్యాధి లక్షణాలున్నవారిని ముందస్తుగా గుర్తించడం కీలకమన్న కేంద్ర మంత్రి


దేశంలో స్వైన్ ఫ్లూ (H1N1) కేసులు నమోదవుతున్న నేపథ్యంలో, జాతీయ స్థాయి సన్నద్ధత, నివారణ చర్యలపై కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు.

...మిగతా 2 లో...

## కుమార్తె వ్యాఖ్యల వివాదం.. సీఎం రేవంత్ రెడ్డి వచ్చాక మాట్లాడతానన్న కొండా సురేఖ

### క్రమశిక్షణ కమిటీకి వివరణ ఇచ్చానన్న కొండా సురేఖ


ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వచ్చాకే పూర్తి వివరాలు వెల్లడిస్తానని స్పష్టీకరణ కుమార్తె వ్యాఖ్యలు వ్యక్తిగతమని ఇప్పటికే లేఖలో పేర్కొన్న మంత్రిఈ అంశాన్ని సీరియస్‌గా తీసుకున్న సీఎం, కాంగ్రెస్ అధిష్ఠానంతన కుమార్తె సుస్మిత చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ జారీ చేసిన షోకాజ్ నోటీసుపై తెలంగాణ మంత్రి కొండా చేసిన విమర్శలపై పార్టీ నాయకత్వం తీవ్రంగా పరిగణించింది. ఈ క్రమంలోనే క్రమశిక్షణ కమిటీ కొండంవంత్ రెడ్డితో పాటు కాంగ్రెస్ అదిపరిగణిస్తున్నట్లు తెలుస్తోంది. పార్టీ అంతర్గతపెట్టకుండా, క్రమశిక్షణా చర్యలు మరింత కఠినంగా ఉండే అవకాశం ఉందనే ప్రచారం సాగుతోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తిరిగి వచ్చిన తర్వాత ఈ వివాదంపై పూర్తి స్పష్టత వచ్చే అవకాశం ఉంది.



## అందరిపై వరలక్ష్మీ దేవి ఆశీస్సులు ఉండాలి: సీఎం చంద్రబాబు

వరలక్ష్మీ వ్రతం సందర్భంగా ఏపీ ప్రజలకు సీఎం చంద్రబాబు శుభాకాంక్షలు

అందరిపై వరలక్ష్మీ దేవి ఆశీస్సులు ఉండాలని ఆకాంక్ష



పాడిపంటలతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కోరుకున్న సీఎం

కుటుంబ సౌభాగ్యం కోసం శ్రమించే మహిళలకు ప్రత్యేక శుభాకాంక్షలు

వరలక్ష్మీ వ్రతం పర్వదినాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆయన సోషల్ మీడియా వేదిక 'ఎక్స్' ద్వారా తన సందేశాన్ని పంచుకున్నారు. "వరలక్ష్మీ వ్రతం సందర్భంగా మీకు, మీ కుటుంబ సభ్యులకు నా శుభాకాంక్షలు" అని చంద్రబాబు పేర్కొన్నారు. సిరిసంపదలు, సౌభాగ్యానికి అధిదేవత అయిన వరలక్ష్మీ దేవి దివ్య ఆశీస్సులు రాష్ట్ర ప్రజలందరిపై ఎల్లవేళలా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పాడిపంటలతో, సుఖసంతోషాలతో సుభిక్షంగా, సమృద్ధిగా ముందుకు సాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. కుటుంబ సౌభాగ్యం కోసం శ్రమించే మహిళలందరికీ ఈ పవిత్ర పండుగ విశేషమైన శుభాలను, శాంతిని ప్రసాదించాలని ఆశిస్తున్నట్లు తన పోస్టులో పేర్కొన్నారు.

## ఆయుర్వేద చికిత్స కోసం రేపు కేరళ వెళుతున్న పవన్ కల్యాణ్

### భుజం నొప్పికి చికిత్స కోసం కేరళకు పవన్ కల్యాణ్

### శస్త్రచికిత్స తర్వాత విశ్రాంతి పెద్దగా తీసుకోకుండా విధుల్లో చేరిక

### భుజానికి వాపు, జ్వరం రావడంతో వైద్యుల సూచన


### రేపు కేరళకు బయలుదేరనున్న ఉపముఖ్యమంత్రి

### ఆయుర్వేద చికిత్సతో పూర్తిస్థాయిలో కోలుకోవడమే లక్ష్యం



ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ రేపు కేరళకు పయనం కానున్నారు. తన భుజం నొప్పికి ఆయుర్వేద చికిత్స తీసుకునే నిమిత్తం ఆయన శనివారం కేరళకు వెళ్లనున్నట్లు జనసేన పార్టీ ఒక ప్రకటనలో వెల్లడించింది.ఇటీవల పవన్ కల్యాణ్ తన కుడి భుజం 'రొటేటర్ కఫ్' గాయానికి ముంబైలో శస్త్రచికిత్స చేయించుకున్న సంగతి తెలిసిందే. శస్త్రచికిత్స అనంతరం కొంతకాలం పాటు పూర్తి విశ్రాంతి తీసుకోవాలని, అధికారిక కార్యక్రమాలకు దూరంగా ఉండాలని వైద్యులు ఆయనకు సూచించారు.అయితే, పరిపాలనా బాధ్యతల దృష్ట్యా పవన్ కల్యాణ్ శస్త్రచికిత్స జరిగిన వారంలోపే తిరిగి విధుల్లో చేరారు. ముందస్తుగా నిర్ణయించిన ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొనడంతో పాటు, శాఖాపరమైన సమీక్షలు, పార్టీ అంతర్గత సమావేశాలను ఆయన నిర్వహించారు.విశ్రాంతి లేకుండా విధుల్లో పాల్గొనడం వల్ల ఆయన భుజానికి వాపు రావడంతో పాటు తీవ్రమైన జ్వరం కూడా వచ్చినట్లు జనసేన పార్టీ పేర్కొంది. ఈ నేపథ్యంలో, భుజం నొప్పి నుంచి పూర్తిస్థాయిలో కోలుకోవడానికి కేరళలో ప్రత్యేక ఆయుర్వేద చికిత్స తీసుకోవాలని వైద్యులు సూచించగా, ఆయన రేపు అక్కడకు వెళ్లనున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి.

## ప్రణయ్ తేజ్ ఘటన నుంచి ఇంకా తేరుకోలేకపోతున్నాను: నారా లోకేశ్



పాఠశాల విద్యార్థి ప్రణయ్ తేజ్ మృతి ఘటనపై ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తీవ్ర దిగ్భ్రాంతి, ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటన తనను తీవ్రంగా కలచివేసిందని, క్రమశిక్షణ పేరుతో చిన్నారులపై హింసకు పాల్పడటాన్ని ఎట్టిపరిస్థితుల్లోనూ సహించబోమని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన తన సోషల్ మీడియా ఖాతాలో ఒక పోస్ట్ పెట్టారు."ఒక తండ్రిగా, విశాఖ చిన్నారి ప్రణయ్ తేజ్‌కు జరిగిన ఘటన గురించి నేను ఇంకా తేరుకోలేకపోతున్నాను. అతని తల్లిదండ్రులు అనుభవిస్తున్న బాధను ఊహించుకోలేను. మన పాఠశాలల్లో శారీరక దండనలకు ఏమాత్రం చోటు లేదు. క్రమశిక్షణ పేరుతో ఏ బిడ్డపైనా హింస జరగకూడదు" అని లోకేశ్ తన పోస్టులో పేర్కొన్నారు.

## ఉయ్యూరులో డయేరియాపై అసత్య ప్రచారం..



### బాధితుల ఆరోగ్యం నిలకడగా ఉంది: మంత్రి నారాయణ

### కొందరు అసత్య ప్రచారం చేస్తున్నారని నారాయణ మండిపాటు

### ప్రస్తుతం ఆసుపత్రిలో 9 మంది చికిత్స పొందుతున్నారని వెల్లడి

పరీక్షల నివేదిక ప్రకారం తాగునీటిలో బ్యాక్టీరియా లేదని వెల్లడైందన్న మంత్రి కృష్ణా జిల్లా ఉయ్యూరులో డయేరియా విస్తరిస్తోందంటూ జరుగుతున్న ప్రచారంలో నిజంయుంచిలందరి ఆరోగ్యం ప్రస్తుతం నిలకడగానే ఉెందిన ఒక వ్యక్తి గుండెపోటు ప్రకారం తాగునీటిలో ఎలాంటి బ్యాక్టీరియా లేదని వెల్లడైందన్నారు. సమని, అందులో భాగంగా ఉయ్యూరులో రూ. 98 కోట్లతో పనులు చేపడుతున్నామని మంత్రి నారాయణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బోడే ప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ బాబు రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారుల కోసం కొనసాగుతున్న గాలింపు

### గాలింపు చర్యలు నిరంతరంగా కొనసాగుతుంది: అచ్చన్న



అమరావతి,ఆగస్ట్20(ప్రజా సీమ)

అంబేద్కర్ కోనసీమ జిల్లా ఓడలరేవు నుంచి 'ముత్యాలమ్మ' బోటులో ఆగస్టు 3న చేపల వేటకు వెళ్లిన ఏడుగురు మత్స్యకారులు సముద్రంలో గల్లంతైన సంగతి తెలిసిందే. ఒడిశాలోని పారాదీప్ తీరం వద్ద ఒక పసుపు రంగు బోటును అధికారులు గుర్తించారు. ఈ ఘటనపై తాజాగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. సముద్రంలో గల్లంతైన మత్స్యకారుల ఆచూకీ కోసం గాలింపు చర్యలు నిరంతరం కొనసాగ్తారు. ఈ గాలింపు చర్యల కోసం ఏకంగా 5 నౌకలు, 2 డోర్నియర్ విమానాలు, ఒక బ్రధిటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని, ప్రభుత్వం వారి రక్షణకు అన్ని విధాలుగా కట్టుబడి ఉందని మంత్రి అచ్చెన్నాయుడు భరోసా కల్పించారు.

## రాజకీయ పర్యటనలకు ప్రాధాన్యం ఇవ్వం

- అందుకే సిఎం రేవంత్ పర్యటనకు అనుమతి నిరాకరణ

న్యూఢిల్లీ,ఆగస్ట్21( (ప్రజా సీమ)

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికా పర్యటనకు కేంద్రం అనుమతి ఇవ్వలేదు. దీనిపై విదేశీ వ్యవహారాల పతిసాజకీయ క్లియరెన్స్ కోసం అంచనా వేస్తామని ఆయన వివరించారు. ప్రతిపాదిత కాం రేత్వ శాఖ ఉన్నతాధికారి రణధీర్ జైస్వాల్ పేర్కొన్నారు. 10 రోజుల విదేశీ పయిటీ సమావేశం కోసం న్యూఢిల్లీ వెళ్లిన ఆయన బుధవారం అర్ధరాత్రి తర్వాత అక్కడి నుంచి బయలుదేరి విదేశాలకు వెళ్లారు.

...మిగతా 2 లో...

## ఎమ్మెల్యేలకు ఫ్రీగా కార్లు ఇస్తామన్న సీఎం విజయ్.. వద్దన్న ఉదయనిధి స్టాలిన్

- తమిళనాడులో ఎమ్మెల్యేలందరికీ ఉచిత కార్లు ఇస్తామన్న సీఎం విజయ్
- డ్రైవర్, ఇంధనం కోసం నెలకు రూ. 75,000 అలవెన్స్ ప్రకటన
- ప్రభుత్వ ఆఫర్‌ను తిరస్కరించిన ప్రతిపక్ష డీఎంకే
- రాష్ట్ర అప్పులను గుర్తుచేస్తూ.. కార్లు వద్దని తెలిపిన ఉదయనిధి స్టాలిన్
- సొంతంగా కారు లేని వారికే ఈ పథకమన్న ప్రభుత్వం

తమిళనాడులో అధికార టీవీకే, ప్రతిపక్ష డీఎంకే మధ్య వాహనాల కేటాయింపు వ్యవహారం రాజకీయ దుమారానికి దారితీసింది. రాష్ట్రంలోని ఎమ్మెల్యేలందరికీ ప్రభుత్వ ఖర్చుతో కార్లు అందజేస్తామని ముఖ్యమంత్రి విజయ్ చేసిన ప్రకటనను డీఎంకే తీవ్రంగా వ్యతిరేకించింది. ఈ ప్రతిపాదనను తమ పార్టీ తిరస్కరిస్తున్నట్లు ప్రతిపక్ష నేత ఉదయనిధి స్టాలిన్ స్పష్టం చేశారు. శుక్రవారం అసెంబ్లీ వేదికగా ముఖ్యమంత్రి విజయ్ మాట్లాడుతూ, రాష్ట్రంలోని 234 మంది ఎమ్మెల్యేలకు నియోజకవర్గ పనుల నిమిత్తం ప్రభుత్వ వాహనాలు సమకూర్చుతామని ప్రకటించారు.



...మిగతా 2 లో...

# కాంగ్రెస్ ఎమ్మెల్యేల డిమాండ్..!

మొదటిపేజీ తరువాయి

సీఎంను వ్యతిరేకించే వారికి పార్టీలో ఉండే అర్హత లేదని స్పష్టం చేశారు. మీ భాష ఎప్పుడూ పార్టీకి నష్టం కలిగించేలా ఉందని కొండా ఫ్యామిలీని ఉద్దేశించి అన్నారు. సుస్మిత వ్యాఖ్యలతో తనకు సంబంధం లేదని సురేఖ చెప్పడంపైనా ఎమ్మెల్యేలు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇచ్చిన వివరణ తమకు ఆమోదయోగ్యంగా లేదని తేల్చారు. సీఎం రేవంత్ ఎంతో కష్టపడి పార్టీని అధికారంలోకి తీసుకొచ్చారని అన్నారు. అలాంటి వ్యక్తిని విమర్శించినప్పుడు ఖండించడం కనీస బాధ్యత అని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీని బలహీనపర్చాలనే ప్రతిపక్షాల కుట్రలకు బలం చేకూర్చుతున్నారని మండిపడ్డారు. అలాంటి వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధిష్ఠానాన్ని కోరారు.

# రాజకీయ పర్యటనలకు ప్రాధాన్యం ఇవ్వం

మొదటిపేజీ తరువాయి

ముందుగా అనుకున్న ప్రకారం.. ఆగస్టు 30వ తేదీ వరకు బ్రిటన్, అమెరికాల్లో సీఎం బృందం పర్యటించ నుంది. ఈ రెండు దేశాల్లోని వివిధ యూనివర్సిటీలను సందర్శించి తెలంగాణలో ఉన్నత విద్య, క్రీడల అభివృద్ధిపై ఈ బృందం చర్చించనుంది. అలాగే లండన్‌లోని ఆక్స్‌ఫర్డ్ వర్సిటీలోని బ్లావట్నిక్ స్కూల్ ఆఫ్ గవర్నమెంట్‌ను సీఎం బృందం సందర్శించనుంది. అక్కడి ఎమిరేట్స్ స్టేడియంలో ఫుట్‌బాల్ ప్రజెంటేషన్‌లో పాల్గొనుంది. అనంతరం యూఎస్‌కు సీఎం బృందం బయలుదేరి వెళ్లాల్సి ఉంది. కానీ సీఎం రేవంత్ అమెరికా పర్యటనకు కేంద్రం అనుమతి ఇవ్వ లేదు. దాంతో ఆయన లండన్ పర్యటన ముగించుకుని హైదరాబాద్‌కు తిరిగి రానున్నారు. అయితే యూఎస్ పర్యటనకు వెళ్లాలని అధికారుల బృందాన్ని సీఎం రేవంత్ ఆదేశించినట్లు తెలుస్తోంది.

# నేడు కేరళకు పవన్ కళ్యాణ్

మొదటిపేజీ తరువాయి

ఆ తర్వాత ముందుగా ఖరారైన ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొనడంతో పాటు వరుసగా శాఖాపరమైన సమీక్షలు, పార్టీ అంతర్గత సమావేశాలు నిర్వహించారు. ఈ క్రమంలో శస్త్రచికిత్స చేసిన కుడి భుజం ప్రాంతంలో వాపు పెరగడంతో పాటు తీవ్రమైన జ్వరం కూడా వచ్చినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. ప్రస్తుతం వైద్యుల సలహా మేరకు భుజం పూర్తిస్థాయిలో కోలుకునేలా చికిత్స తీసుకోవాలని పవన్ కల్యాణ్ నిర్ణయించుకున్నారు. ఇందులో భాగంగానే కేరళలోని ఆయుర్వేద వైద్యాలయంలో ప్రత్యేక ఆయుర్వేద థెరపీ చేయించుకోనున్నారు. వైద్యుల సూచనల మేరకు చికిత్స, విశ్రాంతికి ప్రాధాన్యత ఇస్తూనే తన పాలనా బాధ్యతలను కొనసాగించేందుకు పవన్ కల్యాణ్ ప్రయత్నిస్తున్నట్లు జనసేన కేంద్ర కార్యాలయం ఓ ప్రకటనలో తెలిపింది.

# రైతులు సమగ్ర సస్యరక్షణ పద్ధతులను పాటించాలి

## -అవసరం మేరకే రసాయనాలను వినియోగించాలి

## -మండల వ్యవసాయ అధికారి నవ్య

(ప్రజా సీమ):


జీవ ఎరువుల వినియోగం వల్ల నేల ఆరోగ్యం మెరుగు పడటంతో పాటు పంటల పెరుగుదల నాణ్యతకు ప్రయోజనం కలుగుతుందని, రైతులు సమగ్ర సస్యరక్షణ పద్ధతులను పాటిస్తూ అవసరం మేరకే రసాయనాలను వినియోగించాలని మంథని మండల వ్యవసాయ అధికారిని దాసరి నవ్య అన్నారు. శుక్రవారం మంథని మండలం సూరయ్యపల్లి రైతు వేదికలో రైతులకు జీవ ఎరువులు,జీవ నియంత్రణ పద్ధతులు, ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పంటల సాగులో రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగాన్ని తగ్గించి పర్యావరణహితమైన పద్ధతులను పాటించాల్సిన అవసరాన్ని రైతులకు వివరించారు.ఈ సందర్భంగా ట్రైకోడెర్మా, వేపనూనె,అజోల్లా వంటి జీవ ఆధారిత ఉత్పత్తుల ఉపయోగాలు, ప్రయోజనాలను ఆమె వివరించారు.పిఎస్.బిద్వారా నేలలో అందుబాటులో లేని భాస్వరం మొక్కలకు అందుబాటులోకి వస్తుందని ట్రైకోడెర్మా ద్వారా నేలలోని కొన్ని శిలీంధ్ర సంబంధిత తెగుళ్లను నియంత్రించడంలో సహాయపడుతుందని తెలిపారు.వేపనూనెను సహజ పురుగుల నియంత్రణలో ఉపయోగించవచ్చని, అజోల్లా ద్వారా నేల సారాన్నిపెంపొందించడంతో పాటు పంటలకు పోషకాలుఅందించడంలో ఉపయోగకరంగా ఉంటుందని ఆమె వివరించారు.అలాగే ప్రకృతి వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహిస్తూ స్థానికంగా లభించే సహజ వనరులను వినియోగించుకోవాలని,నేల ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ తక్కువ ఖర్చుతో స్థిరమైన వ్యవసాయం చేపట్టాలని రైతులను ప్రోత్సహించారు.జీవ ఎరువులను సరైన పద్ధతిలో,సరైన మోతాదులో వినియోగించడం ద్వారా సాగు ఖర్చులను తగ్గించుకునే అవకాశం ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో లక్కేపూర్ సర్పంచ్, వ్యవసాయ విస్తరణ అధికారులు,రైతులు,ఇతర వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.




# అమరావతిలో వేగంగా సీడ్ యాక్సెస్ రోడ్డు పనులు

మొదటిపేజీ తరువాయి

శ్రీ గంగా పార్వతీ సమేత శ్రీ రామలింగేశ్వరస్వామి, శ్రీ బాల కోటేశ్వర స్వామివార్ల ఆలయ నిర్మాణానికి మంత్రి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ.. తుళ్లూరు శివాలయానికి ఎంతో ప్రాశస్త్యం ఉందన్నారు. రాజధాని ల్యాండ్ పూలింగ్‌లో తుళ్లూరు రైతులు ఎంతగానో సహకరించారని తెలిపారు. రాజధాని రైతుల కుటుంబంలో తానూ ఒకడిగా ఉండి పూలింగ్ చేశానని చెప్పుకొచ్చారు.రైతుల త్యాగాలతో తిరిగి అమరావతి రాజధాని అయిందని మంత్రి అన్నారు. ఇదే ఆలయం నుంచి రైతులు న్యాయస్థానం టు దేవస్థానం పాదయాత్ర ప్రారంభించి విజయం సాధించారని చెప్పుకొచ్చారు. నాటి ప్రభుత్వంలో రైతులు, మహిళలు ఎన్నో ఇబ్బందులు పడ్డారని గుర్తుచేశారు. అమరావతిలో రైతుల రిటర్నబుల్ ఎ÷-లాట్‌లలో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతు న్నాయన్నారు. ప్రతి నెలా ప్రాజెక్టుల వారీగా భవనాలను పూర్తి చేసి ప్రభుత్వానికి అందజేస్తామని తెలిపారు. ప్రాజెక్టుల వారీగా రాజధానిలో ల్యాండ్ పూలింగ్ జరుగుతుందని చెప్పారు. ప్రస్తుతం స్పోర్ట్స్ సిటీ, రైల్వే వే ట్రాక్, ఇన్నర్ రింగ్ రోడ్‌పై దృష్టి సారించినట్లు తెలిపారు. 15 రోజుల్లో సీడ్ యాక్సెస్ రోడ్డును నేషనల్ హైవే కి కలిపే మూడో విడత నిర్మాణ పనులు ప్రారంభిస్తామన్నారు. వరలక్ష్మీ వ్రతం సందర్భంగా మహిళలందరికీ మంత్రి నారాయణ శుభాకాంక్షలు తెలిపారు.



# శ్రీమహాలక్ష్మి ఆలయంలో ఘనంగా వరలక్ష్మి వ్రతాలు

## - శ్రావణ శుక్రవారం భక్తులతో పోటెత్తిన ఆలయం

(ప్రజా సీమ)

శ్రావణ మాసంలో పౌర్ణమి కి ముందు వచ్చే శుక్రవారాన్ని వరలక్ష్మి శుక్రవారంగా పాటిస్తారు. వరలక్ష్మి శుక్రవారాన్ని పురస్కరించుకుని మంథని పట్టణంలోని శ్రీ మహాలక్ష్మి ఆలయం భక్తులతో కళకళలాడింది. ఉదయం 4 గంటల నుండి భక్తులు అమ్మవారిని దర్శించుకుని పునీతులయ్యారు. ఉదయం నాలుగు గంటలకు అమ్మవారికి అభిషేకం, 6 గంటలకు అర్చన అనంతరం అమ్మవారిని పూలతో అందంగా అలంకరించారు. భక్తుల సౌకర్యం అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ప్రధాన అర్చకులు మారుపాక ప్రశాంత్ శర్మ తెలిపారు. అలాగే ఆలయ ప్రాంగణంలో శ్రీ వరలక్ష్మీ వ్రతం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా భక్తులు పాల్గొని వ్రత కార్యక్రమంలో పాల్గొన్నట్లు ఆయన తెలిపారు.





# పెల్లెట్ గన్ బాధితుడికి న్యాయం చేయాలి

మొదటిపేజీ తరువాయి

ఈ క్రమంలో రాహుల్ గాంధీ నేడు సాహిల్ లోచాబ్‌ను వెంట తీసుకుని పోలీస్ స్టేషన్‌కు వెళ్లారు. తొలుత రాహుల్ గాంధీ కాన్నాట్ ప్లేస్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లారు. అయితే, న్యూఢిల్లీ డీసీపీ సచిన్ శర్మ పార్లమెంటు స్ట్రీట్ పీఎస్‌లో ఉన్నారని తెలియడంతో అక్కడకు వెళ్లారు. పె÷-లలెట్ గన్‌తో దాడి ఘటనపై దర్యాప్తు ఎంత వరకూ వచ్చిందో చెప్పాలని డిమాండ్ చేశారు. ఎంపీ రాహుల్ గాంధీ అకస్మాత్తుగా రావడంతో పోలీసులు ఒకింత ఆశ్చర్యపోయారు. అయితే, ఎఫ్ఐఆర్ నమోదు చేసేందుకు మాత్రం వారు తిరస్కరించారు. దీంతో, పోలీసుల తీరుపై అసంతృప్తి వ్యక్తం చేసిన రాహుల్ గాంధీ స్టేషన్ ఎదుట బైఠాయించి నిరసనకు దిగారు. సంసద్ ఛలో యాత్ర సందర్భంగా పార్లమెంటుకు సమీపంలో ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ సిబ్బంది విద్యార్థులపై పె÷-లలెట్ గన్‌తో కాల్పులు జరిపారని కాంగ్రెస్ ఆరోపిస్తోంది. అయితే, ఢిల్లీ పోలీసులు మాత్రం ఈ ఆరోపణలు తోసిపుచ్చారు. సీఆర్‌పీఎఫ్ కూడా ఇప్పటివరకూ స్పందించలేదు.

# దేశంలో పెరుగుతున్న స్వైన్ ఫ్లూ...

మొదటిపేజీ తరువాయి

దేశవ్యాప్తంగా నిరంతర నిఘా, వ్యాధి వ్యాప్తి నిరోధక చర్యలు పటిష్ఠంగా ఉండాలని ఆయన అధికారులను ఆదేశించారు.ఢిల్లీతో పాటు ఇతర ప్రధాన ప్రాంతాల్లోని ఆసుపత్రులలో బెడ్ల లభ్యత, ఐసోలేషన్ వార్డుల ఏర్పాటుతో పాటు అవసరమైన మందులు, టీకాల లభ్యతపై మంత్రి సమగ్రంగా సమీక్షించారు. నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్, ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్, హెల్త్ సెక్రటరీలతో కూడిన బృందానికి నిరంతరం కేసులను పర్యవేక్షించాలని సూచించారు.ముఖ్యంగా వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే ముందస్తుగా గుర్తించడం, బాధితులకు సకాలంలో చికిత్స అందించడం.. ప్రజల్లో పరిశుభ్రత, అవగాహన పెంపొందించడం అత్యంత కీలకమని స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాలు, మారుమూల జిల్లాల్లో కూడా అవసరమైన ఫ్లూ నిరోధక మందుల కొరత లేకుండా చూడాలని అన్ని రాష్ట్రాల ఆరోగ్య శాఖలను కోరారు.

# పాలిటెక్నిక్ విద్యార్థులకు అండగా ఉంటాం

మొదటిపేజీ తరువాయి

ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవం సాక్షిగా సీఎం రేవంత్ రెడ్డి పాలిటెక్నిక్ విద్యార్థులకు అన్యాయం జరిగే విధంగా తీసుకున్న శక్తి స్కీం నిర్ణయాలను వెంటనే ఉపసంహరించుకోవాలని కోరారు. విద్యార్థులకు న్యాయం జరిగేంత వరకు తమ పక్షాన పోరాడి, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీయాలని మాజీ మంత్రిని కోరారు. పాలిటెక్నిక్ విద్యార్థుల సమస్యల పట్ల సానుకూలంగా స్పందించిన జగదీష్‌రెడ్డి విద్యార్థులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

# తానెక్కడా కాంగ్రెస్ నేతలను విమర్శించలేదు

మొదటిపేజీ తరువాయి

శుక్రవారం యాదాద్రి జిల్లాలోని చౌటుప్పల్ సీతారామచంద్రస్వామి ఆలయ పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో రాజ్‌గోపాల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్‌లోనే ఉంటానని స్పష్టం చేశారు. తానెక్కడా కాంగ్రెస్ నాయకులను విమర్శించలేదని, విమర్శించనని రాజ్‌గోపాల్ రెడ్డి తేల్చిచెప్పారు. నిజమైన కాంగ్రెస్ నాయకులను అణిచివేస్తున్నారనే విషయాన్ని తాను గుర్తు చేశానని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలనలో భాగంగా ఉద్యమకారులకు గుర్తింపు ఉండాలని సూచించారు. సీమాంధ్ర పాలకులు, సీమాంధ్ర మీడియా చెప్పుచేతల్లో తెలంగాణ కాంగ్రెస్, ప్రభుత్వం నడపవద్దని కోరారు. ప్రజాపాలన అంటే పేదల కోసం పని చేయాలని సూచించారు. పెట్టుబడిదారులు, కాంట్రాక్టర్లకు సీమాంధ్ర నాయకుల కోసం కాదని తెలిపారు. తెలంగాణ ఇచ్చింది, తెచ్చింది కాంగ్రెస్ పార్టీనే అని ప్రస్తావించారు. తెలంగాణ అభివృద్ధి కూడా కాంగ్రెస్‌తోనే సాధ్యమని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్‌గోపాల్ రెడ్డి పేర్కొన్నారు.

# ఎమ్మెల్యేలకు ఫ్రీగా కార్లు ఇస్తామన్న సీఎం విజయ్.. వద్దన్న ఉదయనిధి స్టాలిన్

మొదటిపేజీ తరువాయి

వీటితో పాటు డ్రైవర్, ఇంధనం, నిర్వహణ ఖర్చుల కోసం నెలకు రూ. 75,000 అలవెన్స్ కూడా మంజూరు చేయనున్నట్లు తెలిపారు. ఆర్థిక నేపథ్యం లేని కొత్త ఎమ్మెల్యేలకు ఇది ఎంతో ఊరటనిస్తుందని, పారదర్శకమైన, అవినీతిరహిత పాలనకు ఈ నిర్ణయం దోహదపడుతుందని ప్రభుత్వం పేర్కొంది.అయితే, ప్రభుత్వ నిర్ణయంపై డీఎంకే తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. రాష్ట్రం అప్పుల్లో ఉందని పదేపదే చెబుతున్న టీవీకే ప్రభుత్వం, ఇప్పుడు ఎమ్మెల్యేలకు కార్లు పంపిణీ చేయడమేమిటని ఉదయనిధి స్టాలిన్ ప్రశ్నించారు. తమ పార్టీకి చెందిన 59 మంది ఎమ్మెల్యేలు ఈ కార్లను తీసుకోబోరని ఆయన స్పష్టం చేశారు. ఎమ్మెల్యేల ఎన్నికల అఫిడవిట్లను పరిశీలించి, సొంత వాహనాలు లేని వారికి మాత్రమే ఈ సౌకర్యం కల్పించాలని ఆయన సూచించారు.డీఎంకే విమర్శలపై మంత్రి ఆధవ్ అర్జున ఘాటుగా స్పందించారు. ఈ పథకం కింద సొంతంగా కారు లేని ఎమ్మెల్యేలకు మాత్రమే వాహనాలు కేటాయిస్తామని ఆయన స్పష్టతనిచ్చారు. ఇది విలాసం కాదని, ప్రజాసేవకు అవసరమైన కనీస సదుపాయమని వ్యాఖ్యానించారు. అనేక బంగ్లాలు ఉన్నప్పటికీ ఉదయనిధి స్టాలిన్ ప్రభుత్వ క్వార్టర్స్‌లో ఎందుకు నివసిస్తున్నారని ఆయన నిలదీశారు. ముఖ్యంగా చిన్న పార్టీల నుంచి ఎన్నికైన ఎమ్మెల్యేలకు ఈ వాహనాలు ఎంతో అవసరమని ప్రభుత్వం తన నిర్ణయాన్ని సమర్థించుకుంది.

ప్రజాసీమ

# సంపాదకీయం

## ప్రియాంక బెటర్ ఛాయిస్

పార్లమెంట్ సమావేశాలు ముగిసిన తీరును గమనిస్తే..ప్రతిపక్షాలు సభను స్తంభించడం మినహా చేసిందేమీ లేదు. లోపలా, బయటా ప్రియాంక తీరు ఆశాజనకంగా ఉంది. ఆమె సపందర్భోచితంగా మాట్లాడుతున్నారు. రాజకీయంగా మోడీని లేదా బిజెపిని ఎదుర్కొనే విషయంలో ఆమె సందర్భోచితంగా మాట్లాడ గలుగు తున్నారు. ఈ లెక్కన కాంగ్రెస్‌కు ఆమె సరైన నేతగా దారి చూపగలరని భావించవచ్చు. పార్మలెంటులో సమస్యలపై ఆమె అవగాహనతో మాట్లాడుతున్నారు. ఎందుకంటే రాహుల్ కేవలం మోడీ లక్ష్యంగా చేస్తున్న విమర్శలు పెద్దగా ఆకట్టుకోలేక పోతున్నాయి. మోడీని నిందించడం తప్ప ఆధారాలను సమర్పించే ప్రయత్నం ఇప్పటి వరకు చేయలేదు. అయినా ఆయనలో మార్పు కనిపించడం లేదు. ఎందుకంటే పార్లమెంటులో కూడా మళ్లీ ఇదే విధంగా తన పాతపాటనే పాడారు. ఓట్ల తొలగింపు ప్రక్రియ సర్‌ను తప్పుపట్టడమే పెద్ద తప్పు. లోక్‌సభలో అంశాలపై జరిగిన చర్చలో..విపక్ష సభ్యులు మాట్లాడిన తీరును పరిశీలిస్తే.. రాహుల్ తన అపరిపక్వతను మరోమారు బయట పెట్టుకున్నారు. అదే సమయంలో కాంగ్రెస్ ఎంపి ప్రియాంకా వాద్రా మాత్రం పరిణతి చెందిన రాజకీయ నేతగా రాణించారు. వందేమాతరంపై చర్చలో ప్రియాంక ఓ రకంగా మోడీని అడ్డుకుని తీరారనే చెప్పాలి. గత సమావేవాల్లో వందేమాతరం ప్రస్తావన ద్వారా నెహ్రూను ఎండగట్టాలన్న తీరును కూడా తప్పు పట్టారు. ఒకవేళ నెహ్రూ గురించి అయితే ఓ రోజంతా చర్చిద్దామని, తిరిగి మళ్లీ నెహ్రూ జోలికి వెళ్లవద్దని అన్నారు. అయితే ఆమె మాట్లాడిన తీరు పరిణతి చెందిన రాజకీయ నేతగా కనిపించారు. సమస్యలను లోతుగా ఎత్తిచూపి మాట్లాడే సత్తా ఉన్న నేతగా కనిపించారు. రాహుల్‌తో పోలిస్తే ఆమె చాలా మెరుగైన నాయకత్వ లక్షణాలను కనబర్చారు. రాజ్యాంగ వ్యవస్థను పనిచేయకుండా అడ్డుకున్నట్లేనని గురించడ లేదు. డీ లిమిటేషన్‌పై మళ్లీ పార్లమెంట్ పెడితే ప్రియాంకను ముందు పటెట్టం మంచిది. ప్రజలను ఆకట్టుకునేలా ప్రసంగం చేయగలదు. అలాగే తప్పులను ఎత్తిచూపే విధం ఆకట్టుకుంది. కేవలం ఆర్‌ఎస్‌ఎస్‌ను దుమ్మెత్తి పోయడం ద్వారా మైనార్టీ ఓటు బ్యాంక్‌ను పదిల పర్చుకునే ఎత్తుగడ ప్రదర్శించారు. ఎన్నికల సంస్కరణలపై లోక్‌సభలో ప్రత్యేక చర్చ జరగాలి. సంస్థాగత వ్యవస్థ మొత్తాన్ని ఆరెస్సెస్ టోకుగా గుప్పిట పట్టిందని చెప్పడం ద్వారా వ్యవస్థను తప్పు పట్టారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నా ఎన్నికల సంఘం ఇదే చేసేది. భారత ప్రజాస్వామ్యానికి భంగం కలిగేలా ఎన్నికల సంఘాన్ని భాజపా వాడుకుంటోందని ఆరోపించడం ద్వారా ప్రజలల్లో తనకు ఇమేజ్ లేదని చెప్పుకున్నారు. నేతలు నిష్పాక్షికంగా ఉన్నప్పుడే ఎన్నికల సంస్కరణలు సాధ్యమవుతాయని గుర్తించాలి. కాంగ్రెస దేశంలో దశాబ్దాల పాటు పాలన చేసింది. ఎన్నికలవ్యవస్థపై దాడిచేసే బదులు నిర్మాణాత్మక విమర్శలు,సూచనలు చేసివుంటే రాహుల్ ప్రతిభ ఇనుమడించేది. అందుకే ప్రియాంకతో పోలిస్తే రాహుల్‌కు విషయ పరిజ్ఞానం తక్కువని తేలిపోయింది. మొత్తం ఎన్నికల తీరునే తప్పు పట్టారు. సర్ ప్రక్రియను కూడా తప్పు పట్టడం రాజ్యాంగ వ్యవస్థల పనితీరును ప్రశ్నించడం తప్ప మరోటి కాదు. రాహుల్ పరిణతి రాజకీయాలు అవలంబించాలి. రాహుల్‌గాంధీ ఎంతకూ ఓట్ చోరీ, నిరుద్యోగిత అంశాలకే పరిమితమయ్యారు. అంతే తప్ప సమస్యలు లేదా ప్రజలు నిరంతరం ఎదుర్కొం టున్న ప్రధాన విషయాలను ప్రస్తావించడం లో రాహుల్ విఫలం అయ్యారు. పార్లమెంటులో అనేక సమస్యలను ప్రస్తావించి చర్చించడంలో విపక్షనేతగా విఫలం అయ్యారు. విపక్షాల పట్ల ప్రజల్లో ఒక ప్రగాఢ ఆకాంక్షను నెలకొల్పడంలోనూ ప్రతిపక్ష రాజకీయ పార్టీలు విఫలమయ్యాయి. ప్రజలు ఏం సమస్యలు ఎదుర్కొంటు న్నారో.. పార్లమెంట్ వేదికగా వాటికి ఎలాంటి పరిష్కారం చూపాలో అన్నది విపక్ష పార్టీల బాధ్యత. కేవలం ఓట్ చోరీ నినాదాలతో ముందుకు నడవలేరు. పార్లమెంటు లో ఆయా అంశాలపై చర్చ జరక్క పోవడానికి కారణం ఇదే. అందుకు విపక్ష పార్టీలదే బాధ్యత. కాంగ్రెస్‌కు సంబంధించినంత వరకు ప్రియాంకను విపక్ష నేతగా చేస్తే మంచిది. ఆమెను మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలి. అప్పుడు ఆమె రాటుదేలు తుందనడంలో ఎలాంటి అనుమానాలు అక్కర్లేదు. డీ లిమిటేషన్, మహిళా రిజర్వేషన్ల బిల్లుల్లో ఆమెను ముందు నిలబెడితే మంచిది.

# ఒక తరం నుంచి మరో తరానికి వారసత్వంగా అందుతున్నవే జానపద సాహిత్యం,కళలు

## -నేడు ప్రపంచ జానపద దినోత్సవం

(ప్రజా సీమ)

ప్రపంచంలోని ఏ భాషా సారస్వతానికైనా అందులోని జానపద సాహిత్యమే మూలము. జానపద విజ్ఞానంలో కళలు ప్రధానమైన భాగం. సంగీతం, నృత్యం, అభినయం ఉండే ప్రదర్శన కళలన్నీ ఈ విభాగంలో చేరతాయి. జానపద సాహిత్యం, కళలు ఒక తరం నుంచి మరో తరానికి వారసత్వంగా అందుతాయి. గ్రామీణులు, గిరిజనులు కాయకష్టంలో ఉల్లాసం పొందడానికి, విజ్ఞానం వినోదానికి ఆవిర్భవించిన సహజ కళలివి. ఒక సమూహంగా జీవించే వారి ఆటపాటలే జానపదం. ఈ ఫోక్ అనే పదాన్ని 1846 ఆగస్టు 22న విలియం జాన్ థామ్స్ అనే భాషాశాస్త్ర వేత్త తొలిసారి ఉపయోగించాడు. ఆయన స్ఫూర్తితోనే ప్రపంచ జానపద దినోత్సవాన్ని ప్రతీ ఆగస్టు 22న ప్రపంచ వ్యాప్తంగా నిర్వహించుకుంటున్నాము.జానపద కథలు, సామెతలు, పొడుపుకథలు, పాటలు మొదలైన వాటిలో వ్యక్తీకరించిన ప్రజల లిఖిత సాహిత్యం, ఒక నిర్దిష్ట ప్రదేశం, సమూహం, కార్యాచరణ మొదలైన వాటికి సంబంధించిన కథలు, ఇతిహాసాలు తెలిపేదే జానపదం.18వ శతాబ్దంలో మదరాస్ సర్వేయర్ జనరల్‌గా నియమితులైన కల్నల్ కాలిన్ మెర్గంజీ, కావలి వెంకట బొర్రయ్య సహకారంతో గ్రామ వివరాల సేకరణలో భాగంగా ఉమ్మడి ఆంధ్రప్రదే శ్‌లో జానపదుల జీవన విధానంపై అనేక అంశాలను వెలుగులోకి తీసుకొచ్చాడు. కాగా 19వ శతాబ్దంలో తెలుగువారి శిష్ట సాహిత్యాన్ని, కళారూపాలను వెలుగులోకి తెచ్చిన వ్యక్తి సీపీ బ్రౌన్. రాష్ట్ర విభజన అనంతరం తెలంగాణలోని జానపద కళలను ప్రోత్సహించడానికి 2015 నుండి తెలంగాణ ప్రభుత్వం ప్రపంచ జానపద ఉత్సవాలను నిర్వహిస్తోంది. ఈ ఉత్సవాలకు జానపద జాతర అని పేరు పెట్టింది.జానపదం అనేది ఒక సంస్కృతి లేదా సమాజం సాంప్రదాయ నమ్మకాలు, కథలు, ఆచారాలు, ఆచారాలను వచ్చే తరాలకు తెలుపుతాయి, తద్వారా ఇవి ఒక తరం నుండి మరొక తరానికి తెలియచేయడానికి మార్గదర్శక అవుతుంది.రెండవ ప్రపంచ యుద్ధం తరువాత, ముఖ్యంగా యునైటెడ్ స్టేట్స్లో కొత్త ధోరణులు ఉద్భవించాయి అందులో జానపద కళల పై ఆసక్తి గ్రామీణ సమాజాలకు మాత్రమే పరిమితం కాలేదు, నగరాలు కూడా వారి ప్రత్యేకమైన కళలు, ఆచారాలు, విలువలు వారికి గుర్తింపు వచ్చింది. మార్క్సిస్టు సాంప్రదాయం వారు జానపద కథలను కేవలం శ్రామిక వర్గాలకు చెందినదిగా భావించినప్పటికీ, ఇతర వర్గాలలో ఈ భావన వర్గ, విద్యా స్థాయి పరిమితులను కోల్పోయింది. మూలాల అన్వేషణ నుండి వర్తమాన అర్థం, పనితీరు పరిశోధన వరకు గతం నుండి వర్తమానానికి ప్రాధాన్యత మారింది. 20 వ శతాబ్దం మధ్యలో జానపద అధ్యయనాలలో కూడా పట్టణ ఇతిహాసం భావన కనిపించింది. ఈ సమయంలో అసాధారణ లేదా హాస్య సంఘటన గురించిన కథలద్వారా,నగరాలద్వారా, పురాణాలు, మీడియా ద్వారా, ముఖ్యంగా మాస్ మీడియా ద్వారా బహుళ ప్రజాదరణను పొందాయి.జానపద కథలు వివిధ కోణాల నుండి అర్థం చేసుకోవడానికి జ్ఞానాన్ని ఇస్తాయి. మన సమస్యలు,విజయాలు ప్రతి సంస్కృతిలో,చరిత్రలోని వివిధ కాలాలలో జరుగుతాయని



జానపద కథలు తెలుపుతున్నందున, చిన్న పిల్లలను ఈ కథలు ఆకర్షిస్తాయి. పిల్లలు ఇతర సాంస్కృతిక సంప్రదాయాలను అధ్యయనం చేయడానికి, సానుకూల వ్యక్తిత్వ లక్షణాలను చేయటం, తదనుగుణంగా నిర్ణయం తీసుకోవడం వంటివి జరుగుతాయి. బలమైన పఠన నైపుణ్యాలను అభివృద్ధి చేయడానికి జానపద కథలు ఉపయోగపడతాయి. జానపద కథలు మౌఖిక సంప్రదాయంలో ఉన్నందుకు, అవి వినడానికి పిల్లలు ఇష్ట పడతారు, అవి గుర్తుంచుకోవడం కూడా సులభం.

# తన కలాన్ని ఖడ్గం గా చేసి నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పోరాడిన యోధుడు షోయబుల్లాఖాన్

## -నేడు ఆయన వర్ధంతి

(ప్రజా సీమ)

షోయబుల్లాఖాన్ తెలంగాణా సాయుధ పోరాట యోధుడు. బాహ్య ప్రపంచానికి అంతగా తెలియని త్యాగధనుడు, నిర్భయ జర్నలిస్ట్, మత దురహంకారానికి వ్యతిరేకి. షోయబ్ ఉల్లాఖాన్ 1920, అక్టోబరు 17 న ఖమ్మం జిల్లా సుబ్రవేడులో జన్మించారు. తండ్రి హబీబుల్లాఖాన్. నిజాం ప్రభుత్వంలో రైల్వేలో పనిచేశారు. తల్లి లాయహున్నీసా బేగం. షోయబుల్లాఖాన్ వీరికి ఏకైక సంతానం. వీరి కుటుంబం ఉత్తరప్రదేశ్ నుంచి నిజాం ప్రాంతానికి వలస వచ్చి ఇక్కడ స్థిరపడింది. షోయబ్ భార్య ఆజ్మలున్నిసా బేగం. వీరికి ఇద్దరు కుమార్తెలు. షోయబ్ ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి బిఎ, జర్నలిజం డిగ్రీ చేశాడు. బొంబాయిలో ఇంటర్మీడియట్ గ్రేడ్ డ్రాయింగ్ పరీక్ష కూడా పాసయ్యాడు. తన కుమారునిలో మహాత్ముని పోలికలున్నాయని షోయబుల్లా తండ్రి మురిసిపోయేవాడు. ఈ కారణం చేతనే షోయబ్ ను ఆయన 'షోయబుల్లా గాంధీ' అని ముద్దుగా పిలుచుకునే వాడు. గాంధీలాగానే షోయబ్ కూడా తాను నమ్మిన మార్గంలో ప్రయాణించడంలో నిబద్ధతను, మొండితనాన్ని ప్రదర్శించాడు. ప్రోగ్రెసివ్ మూవ్మెంట్ లో పాల్గొన్నాడు, విశాలభావాలు కలవాడు. షోయెబుల్లా ఖాన్ విద్యాభ్యాసం పూర్తిచేసుకున్నాకా జీవితాన్నంతా పత్రికావృత్తిలో గడిపారు. షోయబుల్లా రచనా జీవితం తేజ్ పత్రికలో ప్రారంభమైంది. నిజాం నిరంకుశత్వాన్ని వ్యతిరేకిస్తూ, ఖాసిం రజ్వీ దురాగతాల్ని ఖండిస్తూ విశ్లేషణాత్మక కథనాలు రచించారు. అటువంటి రచనల్ని ప్రచురిస్తున్న కారణంగా నిజాం ప్రభుత్వం తేజ్ పత్రికను నిషేధించింది. ఆ సమయంలోనే ప్రసిద్ధ కాంగ్రెస్‌నాయకుడు ముందుముల నరసింగరావు సంపాదకత్వంలో వెలువడుతున్న రయ్యత్ పత్రికలో ఉప సంపాదకునిగా బాధ్యతలు చేపట్టారు. రయ్యత్ పత్రిక కూడా నిజాం నిరంకుశత్వాన్ని విధానపరంగా విభేదించింది. అప్పటికే ముమ్మరంగా తెలంగాణా సాయుధ పోరాటం జరుగుతోంది. ఆ సందర్భంలో రయ్యత్ పత్రికలో నిజాం ప్రభుత్వం అమలుచేస్తున్న దమనకాండ, ప్రజాఉద్యమాన్ని అణచివేసేందుకు రజ్వీని ఉసిగొలుపుతున్న పద్ధతులను వ్యతిరేకిస్తూ రచనలు చేశారు. ఆ పత్రికను కూడా నిజాం ప్రభుత్వం నిషేధించింది. రయ్యత్ నిషేధానికి గురయ్యాకా షోయబుల్లా ఖాన్ స్వంత నిర్వహణలో ఇమ్రోజ్ అనే దినపత్రికను స్థాపించారు. ఆ పత్రికకు సంపాదకత్వ బాధ్యతలు షోయబుల్లా స్వీకరించారు. రాజకీయ స్థితిగతులు అప్పటికే వేడెక్కాయి. పాకిస్తాన్‌కు కోట్లాది రూపాయలు ధనసహాయం చేయడం వంటి చర్యలు నిజాం, రాజ్యంలోని ప్రజలతో దాదాపుగా యుద్ధం చేస్తూ ఖాసింరజ్వీ



పరిస్థితుల్ని మార్చేశారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్ రాజ్యానికి చెందిన ఏడుగురు ముస్లిం పెద్దలు ఒక పత్రాన్ని తయారుచేశారు. నిజాం రాజుకీ, ఆయన ప్రజలకీ హైదరాబాద్ రాజ్యాన్ని భారత యూనియన్‌లో రాజ్యాన్ని విలీనం చేయడమే సరైన నిర్ణయమని ఆ పత్రం సారాంశం. ఈ పత్రాన్ని ఇమ్రోజ్ పత్రికలో యధాతథంగా షోయబుల్లా ఖాన్ ప్రచురించారు. ఈ ప్రకటనాంశాన్ని భారత ప్రభుత్వం ఐక్యరాజ్యసమితిలో ఉపయోగించుకుంటుందేమోనని నిజాం భయపడ్డాడు. ఈ పరిణామాలే చివరకు ఆయన దారుణ హత్యకు కారణమయ్యాయి. ఇమ్రోజ్ పత్రిక ద్వారా నిరంకుశ నిజాం పాలనను వ్యతిరేకంగా రాసినందుకు, నిజాం వ్యతిరేక ప్రజాపోరాటాలను బలపర్చినందుకు మత దురహంకారులు 1948, ఆగష్టు 22 న రజాకార్లు పత్రికా కార్యాలయం నుంచి ఇంటికి వెళుతున్న సమయంలో అతిక్రూరంగా కాల్చిచంపారు.

# పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

(ప్రజా సీమ)

కమాన్ పూర్ మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఇనగంటి రామారావు మృతురాలి కుటుంబాన్ని శుక్రవారం పరామర్శించారు. మండలకేంద్రానికి చెందిన రజక సంఘం మాజీ అధ్యక్షుడు జంగపల్లి శ్రీనివాస్ తల్లి "జంగపల్లి లక్ష్మి ఇటీవలే మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇనగంటి రామారావు పరామర్శించడం జరిగింది. ఆయన వెంట జంగిపల్లి రవి, జంగిపల్లి చిన్న శ్రీనివాస్ , రాజేశంతదితరులు ఉన్నారు.



ప్రజాసీమ

# సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ నిర్మాణంపై కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యం

### - మదనపల్లె వైకాపా ఇంచార్జి నిసార్ అహమద్ విమర్శలు

మదనపల్లె (ప్రజా సీమ)

: మదనపల్లె ప్రజల దాహార్తిని శాశ్వతంగా తీర్చాలనే సంకల్పంతో మహానేత,దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో 2007లో చేపట్టిన చిప్పిలి సమ్మర్ స్టోరేజ్ ట్యాంకుల పనులు నేటికి పూర్తిస్థాయిలో అందుబాటులోకి రాకపోవడం దురదృష్టకరమని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం మదనపల్లె వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కర్త ఎస్.నిసార్ అహమద్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు చిప్పిలి సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ ను క్షేత్రస్థాయిలో పరి శీలించారు. ట్యాంక్ నిర్మాణం,నీటి నిలువ పరిస్థితి,మొరవ,స్పిల్‌వే,కాలువ అనుసంధానం,మదనపల్లెకు నీటి సరఫరాకు సంబంధించిన మౌలిక సదుపాయాలను పరిశీలించారు. అనంతరం విలేకరుల సమావేశం లో నిసార్ అహమద్ మదనపల్లె పట్టణ ప్రజలకు శాశ్వతంగా తాగునీరు అందించాలనే ఉద్దేశంతో వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఈ ప్రాజెక్టుకు ప్రాధాన్యత ఇచ్చారని గుర్తుచేశారు. హంద్రీ-నీవా ద్వారా కృష్ణా జలాలను తీసుకువచ్చి చిప్పిలి సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్‌లో నిలువ చేసి, పుర ప్రజలకు తాగునీరు అందించాలనే గొప్ప లక్ష్యంతో ఈ ప్రాజెక్టును రూపొందించారని,రెండు దశాబ్దాలు గడిచిన ప్రాజెక్టు లోని కీలకమైన పనులు పూర్తికాకపోవడం పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. మాజీ మునిసిపల్ వైస్ చైర్మన్ జింకా చలపతి మాట్లా డుతూ ఒకవైపు మదనపల్లె ప్రజలు వేసవికాలంలో తాగునీటి కోసం ఇబ్బందులు పడుతుంటే,మరోవైపు ప్రజలకు శాశ్వత పరిష్కారం చూపాల్సిన సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ పనులు ఇంకా పూర్తిస్థాయిలో అందుబాటులోకి రాకపోవడం బాధాకరమన్నారు. ఈ కార్య క్రమంలో పార్టీ మేధావుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి వి.ఎస్ రెడ్డి,మండల మాజీ వైస్ ఎంపిపి రమణ,అంకిశెట్టిపల్లె మాజీ సర్పంచ్ శరత్ రెడ్డి,కొత్తపల్లి మహేశ్,నాగార్జున నాయుడు,యూనస్,బయ్యా రెడ్డి,చిప్పిలి మల్లికార్జున రెడ్డి,అంకిశెట్టి పల్లె రమణ,యాసిన్,నవాజ్ అలీ ఖాన్,సాదిక్,ముజీబ్,చీకలబైలు చలపతి,చంద్ర,షేక్ జబీ,మాలేపాడు చలపతి,చెన్నకృష్ణలు పాల్గొన్నారు.





# జిల్లావ్యాప్తంగా భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతాలు

### ప్రత్యేక అలంకరణల్లో కొలువుదీరిన వరలక్ష్మీదేవి

### సామూహిక వ్రతాల్లో పెద్ద సంఖ్యలో పాల్గొన్న మహిళలు

### పేరంటాలతో కళకళలాడిన ఇళ్లు

(ప్రజా సీమ)

శ్రావణమాసం రెండో శుక్రవారం సందర్భంగా ప్రకాశం జిల్లా వ్యాప్తంగా వరలక్ష్మీ వ్రత వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే మహిళలు ఇళ్లను శుభ్రం చేసి, రంగవల్లులు తీర్చి, ప్రత్యేక పూజా మండపాలను ఏర్పాటు చేశారు. పూలు, పసుపు, కుంకుమ, పండ్లు, కలశాలతో వరలక్ష్మీదేవిని సుందరంగా అలంకరించి పూజలు నిర్వహించారు. జిల్లాలోని పట్టణాలు, మండల కేంద్రాలు, గ్రామాల్లో మహిళలు పెద్ద సంఖ్యలో సామూహికంగా వ్రతాలు ఆచరించారు. ప్రత్యేక నైవేద్యాలు సమర్పించి, వరలక్ష్మీ వ్రత కథ, లక్ష్మీ అష్టకం తదితరాలను పఠించారు. కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని, సిరిసంపదలు వెల్లివిరియాలని అమ్మవారిని ప్రార్థించారు. పలు ప్రాంతాల్లో మహిళలు వాయనాలు ఇచ్చిపుచ్చుకున్నారు. పసుపు, కుంకుమ, పూలు, పండ్లు, తాంబూలాలతో వాయనాలు సిద్ధం చేసి పరస్పరం అందజేశారు. సాయంత్రం ఇళ్లలో పేరంటాలు నిర్వహించి బంధువులు, స్నేహితులు, ఇరుగుపొరుగు మహిళలకు తాంబూలాలు ఇచ్చారు. తిరుచానూరులోని శ్రీ పద్మావతి అమ్మవారు పద్మ వరలక్ష్మీదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు



నిర్వహించడంతో భక్తులతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. వరలక్ష్మీ వ్రతం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఆలయాలు, ఇళ్లు పూల అలంకరణలతో ప్రత్యేక శోభను సంతరించుకున్నాయి. భక్తిగీతాలు, పూజా కార్యక్రమాలతో ప్రకాశం జిల్లా అంతటా పండుగ వాతావరణం నెలకొంది.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

(ప్రజా సీమ)

ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన సందర్భంగా చేపట్టిన 'నమ్మకం--అభివృద్ధి--సంక్షేమం' డోర్ టు డోర్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం 15వ వార్డులోని ఒరవకట్ట, కొండలరావుపేట, కూరగాయల మార్కెట్ ప్రాంతాల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్ నాయకత్వంలో ఎన్నికల హామీలను అమలు చేస్తున్నామన్నారు. పెన్షన్లు, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత గ్యాస్ వంటి పథకాలపై ప్రజలు సంతృప్తిగా ఉన్నారని తెలిపారు. రాష్ట్రంలో శాంతిభద్రతలకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. బీసీలకు 34 శాతం రిజర్వేషన్ల బిల్లును ప్రభుత్వం తీసుకువచ్చిందని, బీసీ సంక్షేమానికి కట్టుబడి ఉందని చెప్పారు. సుమారు 1.40 లక్షల మంది ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించామని, వారి సంక్షేమానికి ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తుందనే ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమస్య రాష్ట్రవ్యాప్తమైనదని, పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని



తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లపాటి రామచంద్ర ప్రసాద్, కపిలవాయి విజయ్‌కుమార్, మీరావలి తదితరులు పాల్గొన్నారు.

# రైతులపై కూటమి ప్రభుత్వ నిర్లక్ష్యం: శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి

(ప్రజా సీమ)

వర్షాభావంతో రైతులు ఇబ్బందులు పడుతున్నా కూటమి ప్రభుత్వం స్పందించడం లేదని వైఎస్సార్‌సీపీ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి విమర్శించారు. నంద్యాలలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, శ్రీశైలం ప్రాజెక్టులో నీటి నిల్వలు ఉన్నప్పటికీ కాలువలు, రిజర్వాయర్లకు నీటిని విడుదల చేయడం లేదన్నారు. వెలుగోడు రిజర్వాయర్‌లో 17 టీఎంసీలకు 4 టీఎంసీలు, గోరుకల్లు రిజర్వాయర్‌లో 12.5 టీఎంసీలకు 6 టీఎంసీలు, అవుకు రిజర్వాయర్‌లో 4.5 టీఎంసీలకు కేవలం 1 టీఎంసీ నీరు మాత్రమే ఉందని తెలిపారు. నంద్యాల అర్బన్, రూరల్ పరిధిలో సుమారు 30 వేల ఎకరాల పంటలకు సాగునీరు అవసరమని పేర్కొన్నారు. యూరియా కోసం రైతులు క్యూలలో నిలబడాల్సి వస్తోందని, మద్దతు ధర కోరిన రైతులపై కేసులు పెట్టడం దారుణమని విమర్శించారు. నంద్యాల పట్టణ



తాగునీటి సమస్యతో పాటు మిట్నాల చెరువుకు నీరు అందించాలని డిమాండ్ చేశారు. తక్షణమే కాలువలకు నీరు విడుదల చేయకపోతే రైతులను సమీకరించి ఉద్యమిస్తామని శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి హెచ్చరించారు.

# అకడమిక్ ఇన్స్ట్రక్టర్ పోస్టులకు నేడే చివరి తేదీ

(ప్రజా సీమ)

కంభం మండలంలో అకాడమిక్ ఇన్స్ట్రక్టర్స్ పోస్టుల దరఖాస్తుల స్వీకరణకు నేడు చివరిరోజు కావడంతో, శుక్రవారం వరలక్ష్మి వ్రతం సందర్భంగా పబ్లిక్ హాలిడే ఉన్నప్పటికీ దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ కొనసాగుతోంది. మండలంలో ఖాళీగా ఉన్న 7 అకడమిక్ ఇన్స్ట్రక్టర్ పోస్టులకు ఇప్పటికే 34 దరఖాస్తులు అందినట్లు మండల విద్యాశాఖ అధికారి అబ్దుల్ సత్తార్ తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థులు తమ అర్హత ధ్రువపత్రాల ప్రతులను దరఖాస్తులతో జతపరిచి శుక్రవారం సాయంత్రం 5 గంటలలోపు ఎంఈవో కార్యాలయంలోసమర్పించవచ్చని సూచించారు. గడువు ముగిసిన అనంతరం దరఖాస్తులు స్వీకరించబడవని, అర్హులైన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ కోరారు.





# డీఎస్సీ అక్రమాలపై సీబీఐ విచారణ జరపాలి

### మంత్రి లోకేశ్ రాజీనామా చేయాలి: జూపూడి ప్రభాకర్

(ప్రజా సీమ):

డీఎస్సీ నియామకాల్లో అక్రమాలపై సీబీఐతో విచారణ జరిపించాలని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, అధికార ప్రతినిధి జూపూడి ప్రభాకర్ డిమాండ్ చేశారు. ఈ వ్యవహారానికి బాధ్యత వహిస్తూ మంత్రి లోకేశ్ రాజీనామా చేయాలని కోరారు. వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. డీఎస్సీ పేపర్ లీక్ అయిందా, ప్రశ్నలు లీక్ చేశారా అన్నది ప్రభుత్వం తేల్చి చెప్పాలని డిమాండ్ చేశారు. అర్హత సాధించి సర్టిఫికెట్ల వెరిఫికేషన్ పూర్తయిన అభ్యర్థులకు ఉద్యోగాలు ఇవ్వాలని కోరారు. ఏపీపీఎస్సీ రాజ్యాంగబద్ధ సంస్థ అని, దానిపై బురదజల్లే ప్రయత్నాలు మానుకోవాలని సూచించారు. డీఎస్సీ, ఏపీపీఎస్సీ వ్యవహారాలపై నిష్పక్షపాత విచారణకు ప్రభుత్వం సిద్ధం కావాలని సవాల్ చేశారు. నిరుద్యోగుల భవిష్యత్తుతో చెలగాటం ఆడితే సహించబోమని, డీఎస్సీపై విచారణ జరిగే వరకు వైఎస్సార్‌సీపీ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

# వైసీపీ సానుభూతిపరులపై వేధింపులు ఆపాలి

### -- మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు

(ప్రజా సీమ):

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సానుభూతిపరులపై రాజకీయ కక్షతో వేధింపులకు పాల్పడుతున్నారని పలువురు రైతులు, మహిళలు మాజీ ఎమ్మెల్యే, వైసీపీ పీఏసీ సభ్యుడు బొల్లా బ్రహ్మనాయుడు దృష్టికి తీసుకెళ్లారు. వైసీపీ కార్యాలయంలో ఆయనను కలిసి తమ సమస్యలను వివరించారు. తాము ఎలాంటి తప్పు చేయకపోయినా పోలీసులు కేసులు నమోదు చేసి వేధిస్తున్నారని, తమపై దాడులు జరిగినా తిరిగి తమపైనే కేసులు పెడుతున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. టీడీపీ, కూటమి నాయకుల ఒత్తిళ్లతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా బొల్లా బ్రహ్మనాయుడు మాట్లాడుతూ.. వైసీపీకి మద్దతుగా ఉన్నారనే కారణంతో సామాన్య ప్రజలను వేధించడం సరికాదన్నారు. రైతులు, మహిళలు, పేద ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి రాజకీయంగా అణచివేయాలని చూస్తే సహించేది లేదని, ప్రజల తరఫున గట్టిగా పోరాడతామని హెచ్చరించారు.



# 629 ఏఈఈ పోస్టులకు 1.05 లక్షల మంది పోటీ

### 23 నుంచి ఏఈఈ నియామక పరీక్షలు.. పారదర్శకంగా నిర్వహణ

(ప్రజా సీమ)

రాష్ట్ర విద్యుత్ సంస్థల్లో 629 అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ (ఎలక్ట్రికల్) పోస్టుల భర్తీకి ఈ నెల 23 నుంచి 27 వరకు కంప్యూటర్ ఆధారిత పరీక్షలు నిర్వహించనున్నట్లు ఏపీసీపీడీసీఎల్ సీఎండీ పి.పుల్లారెడ్డి తెలిపారు. మొత్తం 1.05 లక్షల మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరుకానున్నట్లు వెల్లడించారు. రోజుకు రెండు షిఫ్టుల్లో పరీక్షలు జరుగుతాయని, ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. అభ్యర్థులు ఒరిజినల్ హాల్‌టికెట్‌తో పాటు ఆధార్, పాన్, ఓటర్ ఐడీ, పాస్‌పోర్ట్ లేదా డ్రైవింగ్ లైసెన్స్‌లో ఏదో ఒక ఫొటో గుర్తింపు కార్డును తప్పనిసరిగా తీసుకురావాలని సూచించారు. పరీక్షా కేంద్రాల్లో ఫేస్ వెరిఫికేషన్, మెటల్ డిటెక్టర్‌తో తనిఖీలు చేపడతామని, మొబైల్ ఫోన్లు, స్మార్ట్ వాచీలు, కాలిక్యులేటర్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు, పుస్తకాలు, కాగితాలను అనుమతించబోమని స్పష్టం చేశారు. ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ దళారులు చేసే ప్రచారాన్ని నమ్మవద్దని, అధికారిక ప్రకటనలను మాత్రమే విశ్వసించాలని సీఎండీ పుల్లారెడ్డి సూచించారు.

# వరలక్ష్మీదేవి సన్నిధిలో దద్దాల దంపతుల ప్రత్యేక పూజలు



కనిగిరి నియోజకవర్గ ప్రజలకు వరలక్ష్మీ వ్రత శుభాకాంక్షలు



(ప్రజా సీమ)

శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని నిర్వహించే పవిత్ర వరలక్ష్మీ వ్రతం సందర్భంగా కనిగిరి నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇంచార్జ్ డాక్టర్ దద్దాల నారాయణ యార్గవి తమ నివాసంలో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వరలక్ష్మీదేవిక్కి వ్రతం కుటుంబ సౌభాగ్యం, తరతరాలకు అందించడంలో ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. శ్రీ వరలక్ష్మీదేవి కృపతో ప్రజలందరి కుటుంబాల్లో సుఖశాంతులు, నియోజకవర్గంలోని ఆడబిడ్డలందరికీ వరలక్ష్మీ వ్రత శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి కుటుంబం సంతోషంగా, సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు దద్దాల దంపతులు తెలిపారు.

# రోడ్డు విస్తరణతో పట్టణంలో తీరనున్న ట్రాఫిక్ కష్టాలు





## - సకాలంలో పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం

మదనపల్లె (ప్రజా సీమ) :

పట్టణంలోని నీరుగట్టువారి పల్లి నుండి కదిరి రోడ్డు మార్గంలో 2 కోట్ల 30 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టిన రోడ్డు వెడల్పు కార్యక్రమ పనులను శుక్రవారం ఎమ్మెల్యే షాజహాన్ బాషా పరిశీలించారు. నీరుగట్టువారిపల్లి నుండి అన్నమయ్య సర్కిల్ వరకు వాహనాలు ప్రమాదాలకు గురవుతున్న నేపథ్యంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నేతల అభ్యర్థులను రోడ్డు విస్తరణ పనులకు రెండు కోట్ల రూపాయలకుపైగా నిధులను కేటాయించి భూమి పూజ చేశారు. వేగవంతంగా జరుగుతున్న విస్తరణ పనులను ఎమ్మెల్యే షాజహాన్ బాషా స్థానిక తెలుగుదేశం పార్టీ నేతలతో కలిసి పరిశీలించారు. రోడ్డు విస్తరణ పనులకు స్థానికులు స్వచ్ఛందంగా అక్రమాలను తొలగించి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నవీన్ చౌదరి, రామిశెట్టి నీలకంఠ, ఉప్పు రామచంద్ర, రామిశెట్టి కృష్ణ (కమలామర్రి), రాటకొండ శ్రీనివాసులు నాయుడు, యర్రబల్లి వెంకట రమణారెడ్డి, జెసిబి వేణు, కెవి నాగరాజు, రమేష్ రెడ్డి, రెడ్డి రాయల్, చల్లా చలపతి, రామిశెట్టి రెడ్డి కేశవ, మల్లికార్జున నాయుడు, బాలమాలి శేఖర్, పెద్ద సంఖ్యలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# గొల్లప్రోలులో వేగంగా రోడ్లు, డ్రైన్ల నిర్మాణం

## -రూ.1.50 కోట్ల అభివృద్ధి పనులకు గ్రాంట్ విడుదల.. శరవేగంగా కొనసాగుతున్న పనులు

కాకినాడ జిల్లా (ప్రజా సీమ )

గొల్లప్రోలు: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పిఠాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాలు, చొరవతో పిఠాపురం నియోజకవర్గంతో పాటు గొల్లప్రోలు పట్టణంలో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయి. ముఖ్యంగా రహదారులు, డ్రైనేజీ నిర్మాణాలకు ప్రాధాన్యతనిస్తూ పనులు చేపడుతున్నారు. గొల్లప్రోలు మున్సిపల్ కమిషనర్ దివిజ సంపతి సహకారంతో 17వ వార్డులో ప్రజలకు అవసరమైన వివిధ అభివృద్ధి పనుల కోసం సుమారు రూ.1.50 కోట్ల మేర ప్రతిపాదనలు సిద్ధం చేశారు. వీటికి సంబంధించి గ్రాంట్ విడుదల కావడంతో పనులు శరవేగంగా జరుగుతున్నాయి. పనుల నాణ్యత, పురోగతిని పరిశీలించేందుకు గొల్లప్రోలు జనసేన పార్టీ పట్టణ అధ్యక్షుడు మామిడాల సూరిబాబు, 16వ, 17వ వార్డుల ఇంచార్జిలు పిడకా బాబురావు, మొగలి రాజా గురువారం ఆయా ప్రాంతాల్లో పర్యటించారు. రోడ్లు, డ్రైనేజీ తదితర అభివృద్ధి పనులను పరిశీలించి, పనుల పురోగతిపై సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, నిర్మాణాల్లో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని వారు సూచించారు. అభివృద్ధి పనులు పూర్తయితే ఆయా వార్డుల ప్రజలకు మెరుగైన రహదారులు, డ్రైనేజీ సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చొరవతో గొల్లప్రోలు పట్టణంలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు కొనసాగుతుండటంపై స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# దిగ్విజయంగా మిట్స్ వర్శిటీ విద్యార్థుల ఇండస్ట్రీ విజిట్

## - బెంగళూరులోని సీ-డాక్ సంస్థ సందర్శన

మదనపల్లె (ప్రజా సీమ) :

మదనపల్లె సమీపంలోని మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీకి చెందిన కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం మూడవ సంవత్సరం విద్యార్థులు సుమారు 100 మంది పారిశ్రామిక పర్యటనలో భాగంగా శుక్రవారం బెంగళూరులోని సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ కంప్యూటింగ్ (సీ-డాక్)ను సందర్శించారు. ఈ సందర్శనలో సీ-డాక్ సంస్థకు చెందిన సీనియర్ ఇంజనీర్ సంజయ్ మాట్లాడుతూ అధునాతన కంప్యూటింగ్ సాంకేతికతలు, అధిక సామర్థ్యం గల కంప్యూటింగ్, సూపర్ కంప్యూటింగ్ రంగాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. సూపర్ కంప్యూటింగ్ ప్రాధాన్యం, దాని పనివిధానం, శాస్త్రీయ పరిశోధనలు, ఇంజినీరింగ్, రక్షణ రంగం, భారీస్థాయి డేటా విశ్లేషణ వంటి విభిన్న రంగాల్లో సూపర్ కంప్యూటర్ల వినియోగం గురించి వివరించారు. సీ-డాక్ అభివృద్ధి చేసిన భారతదేశ స్వదేశీ సూపర్‌కంప్యూటర్ల శ్రేణి (పరమ్) ముఖ్యంగా పరమ్ ఉత్కర్ష్ వంటి అధిక సామర్థ్యం గల సూపర్‌కంప్యూటింగ్ వ్యవస్థల సామర్థ్యాలు, వాటి వాస్తవ వినియోగాలపై విద్యార్థులకు వివరించారు. డీఆర్‌డీఓ వంటి పరిశోధన, రక్షణ రంగ సంస్థలు క్లిష్టమైన సిమ్యులేషన్లు, నమూనాల రూపకల్పన, భారీ డేటా విశ్లేషణ, అధునాతన గణనాత్మక ప్రక్రియలను నిర్వహించడంలో సూపర్‌కంప్యూటింగ్ వ్యవస్థలను ఎలా వినియోగిస్తున్నాయో వివరించారు. అలాగే హై-పర్ఫార్మెన్స్ కంప్యూటింగ్, ప్యారలల్ ప్రాసెసింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా సైన్స్, క్లౌడ్ కంప్యూటింగ్, సైబర్ సెక్యూరిటీ వంటి అభివృద్ధి చెందుతున్న రంగాల్లో విద్యార్థులకు ఉన్న ఉపాధి, పరిశోధన, కెరీర్ అవకాశాల గురించి వివరించారు. విద్యార్థులు ప్రస్తుత సాంకేతిక అవసరాలకు అనుగుణంగా తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడంతోపాటు, నిరంతరం కొత్త సాంకేతికతలను నేర్చుకోవాలని ఆయన సూచించారు. ఈ సందర్శనలో అధ్యాపకులు హేమానంద్, వందన షబ్బీర్ బాషా, కవిప్రియ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.




# భక్తిశ్రద్ధలతో వరలక్ష్మి వ్రతపట్టణం

## ముత్తయిదువులను పిలిచి వాయినాలు అందించిన మహిళలు

చిట్వేలి ప్రజాసీమ

ప్రతి ఇంట అంగరంగ వైభవంగా వరలక్ష్మీ రావమ్మ అంటూ వరలక్ష్మీ వ్రతాన్ని జరుపుకున్నారు. శుక్రవారం, వరలక్ష్మీ వ్రతం సందర్భంగా శ్రావణ మాసం ప్రత్యేకతను సంతరించుకుంది. ఈ నేపథ్యంలో ప్రతి ఇంట్లో వరలక్ష్మి ప్రతిమ ను ఏర్పాటు చేసుకొని కలిసా అలంకారంలో అమ్మవారిని చూడముచ్చటగా అలంకరించి ధూప దీప నైవేద్యాలు సమర్పించి ముత్తయిదులను ఇంటికి ఆహ్వానించి వాయనాలు అందించారు. కన్య పిల్లలకు ముచ్చటగా నూతన వస్త్రాలు సమర్పించి ముచ్చటగా అలంకరించారు. వరలక్ష్మి రావమ్మా మా ఇంటికి అంటూ ప్రతి ఇంట్లో వరలక్ష్మీ వ్రతం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. అమ్మవారి ఆలయాలలో మండల వ్యాప్తంగా ఉన్న ఆలయాలను భక్తులు సందర్శించి అమ్మవారికి ముక్కులు తీర్చుకున్నారు. వరలక్ష్మీ వ్రతం చేసేటప్పుడు అమ్మ వారి కథ వివరిస్తూ పూజా విధానంలో కథను చెప్పడం ఈ వరలక్ష్మి యొక్క వ్రతం ప్రత్యేకత సంతరించుకుంది. ఆ కుటుంబంలోని మహిళలు నూతన వస్త్రాలు ధరించి పసుపు కుంకుమతో అమ్మవారిని అలంకరించడంతోపాటు అమ్మవారికి సమర్పించాల్సిన వంటకాలు ప్రత్యేకంగా వండి అమ్మవారి ముందుట ఉంచి భక్తులు అమ్మవారికి సమర్పించారు. మండల వ్యాప్తంగా ఆనందోత్సాహాల నడుమ భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతం ప్రజలు జరుపుకున్నారు.



# స్వచ్ఛహరిత విద్యాలయ అవార్డు దక్కించుకున్న విజయభారతి పాఠశాల

## - పాఠశాల ఛైర్మన్ ఎన్.సేతుకు అభినందనల వెల్లువ

మదనపల్లె (ప్రజా సీమ) :

పట్టణంలోని సొసైటీ కాలనీ నందుగల విజయభారతి విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్.ఎన్ సేతును శుక్రవారం పలువురు మర్యాదపూర్వకంగా కలసి అభినందించారు. ఇందులో మండల విద్యాశాఖ అధికారుల సంఘం, ప్రధానోపాధ్యా యుల సంఘం, రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం, నోబుల్ టీచర్స్ అసోసి యేషన్, ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం, తెలుగు పండిత పరిషత్, రాష్ట్రీయ ఉర్దూ ఉపాధ్యాయ సంఘం, పలువురు ఉపాధ్యాయులు కలసి శాలువా, పుష్పగుచ్ఛం, జ్ఞాపికతో సన్మానించారు. విజయభారతి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ కు స్వచ్ఛ హరిత విద్యాలయ జాతీయస్థాయి అవార్డుకు ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, బూచిపల్లి, పెద్దతిప్ప సముద్రం మండలం, స్వచ్ఛ హరిత విద్యాలయ జాతీయస్థాయి అవార్డుకు ఎంపిక కావడంతో ఎంఈఓ ఎన్.నారాయణకి, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా ఎంఈఓ సంఘం, అధ్యక్షులు ఆర్.రెడ్డి శేఖర్, గౌరవ అధ్యక్షులు పి.సురేంద్ర బాబు, డివిజన్ సెక్రటరీ కె.ప్రభాకర్ రెడ్డి, కోశాధికారి ఎన్. వెంకటరమణ, ఎంఈఓ త్యాగరాజు, శ్రీనివాసులు, చంద్రశేఖర్, మోహన్ నాయుడు, ఈశ్వరయ్య, మహమ్మద్ ఖాన్, పి.మధుసూదన్, రమణారెడ్డి, వేణు గోపాల్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి, షబ్బీర్ అహ్మద్, వెంకటరమణ, రామమూర్తి నాయుడులు పాల్గొన్నారు.




# ఘనంగా కాంగ్రెస్ నేత కుమారుడి వివాహ వేడుక

## - వధూవరులను ఆశీర్వదించి సీనియర్ నేత ఎస్.రెడ్డీ సాహెబ్

మదనపల్లె (ప్రజా సీమ) :

నియోజకవర్గంలోని నిమ్మనపల్లె మండలం, వెంగంవారిపల్లి సైదాపేటలో కాంగ్రెస్ పార్టీ అన్నమయ్య జిల్లా మైనారిటీ సెల్ ప్రదాన కార్యదర్శి పి.ముబారక్ ఖాన్ కుమారుడు పి.మోయిన్ ఖాన్ నిఖా కార్యక్రమం శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ నిఖాకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్.రెడ్డీ సాహెబ్ హాజరయ్యారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి హాజరైన ఎస్.రెడ్డీ సాహెబ్ కు ముబారక్ ఖాన్ కుటుంబ సభ్యులు సాదరంగా ఆహ్వానించారు. వేదికపై నూతన వధూవరులను రెడ్డీ సాహెబ్ ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ నిఖాకు హాజరైన ప్రజలను ఆయనను పలకరించారు. అనంతరం అందరితో కలిసి విందు భోజనం చేశారు.



# శ్రీచౌడేశ్వరి దేవి ఆలయంలో వైభవంగా వరలక్ష్మీ వ్రతం

## - ధనలక్ష్మి దేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు

మదనపల్లె (ప్రజా సీమ) :

పట్టణంలోని నీరుగట్టువారిపల్లె నందు వెలసిన తొగటవీర క్షత్రియుల ఆరాధ్య దైవం శ్రీచౌడేశ్వరి దేవి ఆలయంలో శుక్రవారం వరలక్ష్మీ వ్రతం కన్నుల పండుగలా నిర్వహించారు. అమ్మవారిని అర్చకులు కరెన్సీ నోట్లతో విశేషంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఆలయ కమిటీ అధ్యక్షులు పురాణం చంద్రశేఖర్, కార్యదర్శి బండి పవన్ కుమార్, కోశాధికారి రామిశెట్టి రత్నమయ్యలు అద్భుతమైన ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఏడాది వరలక్ష్మీ వ్రతాన్ని ఆలయంలో నిర్వహించుకోవడం ఆనవాయితీ అన్నారు. అదే స్ఫూర్తితో ఈ ఏడాది బ్రహ్మాండంగా నిర్వహించుకోవడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి విశేష పూజలు, అభిషేకాలు నిర్వహించడం జరిగిందన్నారు. ఉదయం నుండే అమ్మవారిని దర్శించుకోవడానికి ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చారు. అమ్మవారి కృపాకటాక్షాలతో వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు, వ్యాపారాలు బాగా జరగాలని తద్వారా ప్రతి ఇంట సిరిసంపదలు తులతూగాలని ఆకాంక్షించారు.



# షటిల్ బ్యాడ్మింటన్ క్రీడలో సత్తాచాటిన ఆదిత్య విద్యార్థి

## - అమరావతి ఛాంపియన్షిప్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

## - అభినందించిన కళాశాల యాజమాన్యం

మదనపల్లె (ప్రజా సీమ) :

మదనపల్లె సమీపంలోని పుంగనూరు రోడ్డు నందు గల ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో సీఎస్ఈ మూడో సంవత్సరం చదువుతున్న విద్యార్థి ప్రశాంత్ మదనపల్లిలో జరిగిన అమరావతి ఛాంపియన్షిప్ అండర్ - 23 షటిల్ బ్యాడ్మింటన్ మెన్స్ సింగల్ మరియు డబుల్స్ పోటీలకు ఎంపికయ్యాడు. ఈనెల 24 నుంచి 26 వరకు తిరుపతిలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో ఈ విద్యార్థి పాల్గొంటాడు. ఇందులో భాగంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి విద్యార్థిని అభినందిస్తూ క్రీడల వలన దేహదారుఢ్యం కలుగుతుందని, మనో ఉల్లాసం కలుగుతుందని కావున విద్యార్థులు క్రీడల పట్ల మక్కువ పెంచుకోవాలని వివరిస్తూ విద్యార్థి ప్రశాంత్ మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తూ క్రీడల పట్ల మరింత నైపుణ్యం సాధించాలని తల్లిదండ్రులకు మరియు చదివిన కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ ఆర్.సురేంద్రబాబు మరియు ఎస్.జబీవుల్లా బాషా ముఖ్యపాత్ర పోషించారు.



# వరలక్ష్మిగా వాసవిమాతకు అలంకరణ

## - లలితా సహస్ర నామావలి, అష్టోత్తారాలు

వేంపల్లె ప్రజాసీమ:



స్థానిక శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో వాసవి మాతకు వరలక్ష్మిగా అలంకరణ చేసి భక్తులకు దర్శన భాగ్యం కల్పించినట్లు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తోటంశెట్టి చంద్రశేఖర్ వెల్లడించారు. శుక్రవారం వరలక్ష్మి వ్రతం సందర్భంగా ఆలయ అర్చకుడు ఇంద్రకంటి ప్రసాద్ శర్మ నేతృత్వంలో పంచామృత అభిషేకం, కుంకుమార్చన తదితర పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. ఆర్యవైశ్య మహిళా మండలి ఆధ్వర్యంలో లలితా సహస్రనామావళి, వాసవి అష్టోత్తారాలు పఠించారు. ఆర్యవైశ్య మహిళలు అమ్మవారికి ఒడిబియ్యం పోశారు. అలాగే వాసవి మాతను పీఠంపై కొలువుదీర్చి భుజాలపై పెట్టుకొని మంగళ వాయిద్యాల నడుమ ప్రాకారోత్సవం చేశారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకుడు మిట్టా ప్రవీణ్, ఆర్యవైశ్య ఉపాధ్యక్షుడు దొంతు సుబ్బారావు, యువజన సంఘం అధ్యక్షుడు రాయవరం సుబ్బు, తదితర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా గండి మాజీ చైర్మన్ జన్మదిన వేడుకలు

## - కేక్ కట్ చేసి సంబరాలు

వేంపల్లె ప్రజాసీమ:

పవిత్ర పుణ్యక్షేత్రం గండి వీరాంజనేయ స్వామి దేవస్థానం పాలక మండలి మాజీ చైర్మన్ కావలి కృష్ణతేజ జన్మదిన వేడుకలను అభిమానులు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ఇడుపులపాయ గ్రామంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా తమ అభిమాన నేత జన్మదిన వేడుకలను నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని అభిమానులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో శ్రావణ్, గోపి తదితరులు పాల్గొన్నారు.



# వెంకన్న స్వామికి భక్తుడు వెండిపాదాలు కానుక

## - ఆలయ ఇఓ కడప సుభాష్


వేంపల్లె ప్రజాసీమ:

స్థానిక కడప రోడ్డులోని శ్రీవెంకటేశ్వర స్వామికి భక్తుడు వెండిపాదాలను కానుకగా సమర్పించినట్లు దేవస్థానం ఇఓ కడప సుభాష్ వెల్లడించారు. శుక్రవారం వేంపల్లె పట్టణ నివాసి వల్లూరు వెంకట సుబ్బారెడ్డి, వీరి ధర్మపత్ని పూర్ణమ్మ లు స్మామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సుమారు రూ. 1.50 లక్ష విలువ చేసే వెండిపాదాలను ఆలయ ఛైర్మన్ పివి రమణ, ఆలయ ఆఓ కడప సుభాష్ లకు అందజేశారు. వీరికి ఆలయ సంప్రదాయం ప్రకారం అర్చకుడు తిరుమల వేణు చే ప్రత్యేక పూజలు చేయించి, శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో భక్తుని కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# ఘనంగా వరలక్ష్మీ వ్రతం

పుల్లంపేట, ప్రజాసీమ న్యూస్:




పుల్లంపేట గ్రామంలోని శ్రీ భద్రావతి సమేత భావన ఋషి దేవస్థానంలో వరలక్ష్మీ వ్రతాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు, వ్రతాలు నిర్వహించారు. వ్రతం అనంతరం భక్తులకు అమ్మవారి తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు.దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో అవ్వారు శ్రీను ధర్మపత్ని పార్వతి గారి చేతుల మీదుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళా భక్తుల భక్తిశ్రద్ధలతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.

# శ్రీకళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో వైభవంగా వరలక్ష్మీ వ్రతం

## - ప్రత్యేక పూజలు నిర్వహించిన టిడిపి నేత సుకుమార్ బాబు దంపతులు

మదనపల్లె (ప్రజా సీమ) :

పట్టణంలో వెలసిన శ్రీకళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో వరలక్ష్మి వ్రతం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఇందులో భాగంగా విశ్రాంత డిఎస్పి,తెలుగుదేశం నేత సుకుమార్ బాబు దంపతులు స్వామివారికి,అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం భక్తులకు కుంకుమ,గాజులు,రవికలు సుమారు 100 మందికి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సుకుమార్ బాబు మాట్లాడుతూ అమ్మవారి కృప అందరిపై ఉండాలని ప్రతి ఒక్కరూ శాంతి,ప్రేమ,భక్తి భావంతో ఆధ్యాత్మికత పెంచుకోవాలని తెలియజేశారు.ఆలయాల అభివృద్ధి,ఆధ్యాత్మిక కార్యక్రమాలకు తన సహకారం ఎప్పుడూ ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో టిటిడి టెంపుల్ ఇన్స్పెక్టర్ పూజారి శ్రీనివాసాచార్యులు,చెంగయ్య తదితరులు పాల్గొన్నారు.



# గొల్లప్రోలు అభివృద్ధికి పవన్ కళ్యాణ్ మార్క్

## --సూర్యుడు చెరువు వద్ద రూ.4.10 కోట్లతో వాకింగ్ ట్రాక్.. వాటర్ ట్యాంక్, డ్రైనేజీ పనులకు శ్రీకారం

## --ప్రజల దశాబ్దాల కల సాకారం.. క్షేత్రస్థాయిలో అభివృద్ధి పనులు పరిశీలించిన జనసేన నాయకులు

కాకినాడ జిల్లా (ప్రజా సీమ )

గొల్లప్రోలు, పిఠాపురం నియోజకవర్గ అభివృద్ధిలో మరో కీలక ముందడుగు పడింది. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, పిఠాపురం ఎమ్మెల్యే శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ ప్రత్యేక చొరవ, ఆదేశాలతో గొల్లప్రోలు పట్టణంలో మౌలిక వసతుల అభివృద్ధి పనులు వేగం పుంజుకుంటున్నాయి. పట్టణ ప్రజల చిరకాల ఆకాంక్షలకు అనుగుణంగా సూర్యుడు చెరువు వద్ద సుమారు రూ. 4.10 కోట్లతో ప్రతిష్టాత్మక వాకింగ్ ట్రాక్ నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. దీనితో పాటు నూతన వాటర్ ట్యాంక్, డ్రైనేజీ తదితర పనులు కూడా కొనసాగుతుండటంతో పట్టణ ప్రజల్లో హర్షం వ్యక్తమవుతోంది. ఆరోగ్యానికి వాకింగ్ ట్రాక్ గొల్లప్రోలు పట్టణంలో ఎన్నో ఏళ్లుగా ప్రజలు ఎదురుచూస్తున్న వాకింగ్ ట్రాక్ అవసరాన్ని గుర్తించి పవన్ కళ్యాణ్ ప్రత్యేక దృష్టి సారించారని జనసేన నాయకులు తెలిపారు. సూర్యుడు చెరువు పరిసరాలను అభివృద్ధి చేసి ప్రజలకు ఆహ్లాదకరమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలనే లక్ష్యంతో పనులు చేపట్టడం అభినందనీయమన్నారు. వాకింగ్ ట్రాక్ పూర్తయితే ఉదయం, సాయంత్రం వేళల్లో వృద్ధులు, మహిళలు, యువతతో పాటు పట్టణ ప్రజలు సౌకర్యవంతంగా నడక సాగించేం దుకు అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు. చెరువు పరిసరాలు అభివృద్ధి చెందడంతో గొల్లప్రోలు పట్టణానికి కొత్త రూపురేఖలు సంతరించుకునే అవకాశం ఉందన్నారు.వాటర్ ట్యాంక్, డ్రైనేజీ పనులు పట్టణ ప్రజల తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని నూతన వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులు కూడా ప్రారంభం కావడం పట్ల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా డ్రైనేజీ నిర్మాణ పనులకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా పారిశుధ్య సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు చేపడుతున్నారని జనసేన నాయకులు తెలిపారు.ఒకవైపు ప్రజల ఆరోగ్యానికి ఉపయోగపడే వాకింగ్ ట్రాక్, మరోవైపు తాగునీటి అవసరాలను తీర్చే వాటర్ ట్యాంక్, పారిశుధ్యానికి కీలకమైన డ్రైనేజీ పనులు చేపట్టడం ద్వారా పట్టణ ప్రజల ప్రాథమిక అవసరాలకు ప్రాధాన్యత ఇస్తున్నారని పేర్కొన్నారు.మాటల్లో కాదు.. చేతల్లో అభివృద్ధి ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా కార్యరూపంలోకి తీసుకువస్తున్నారనడానికి గొల్లప్రోలు అభివృద్ధి పనులే నిదర్శనమని జనసేన నాయకులు అన్నారు. గతంలో ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న ప్రజా అవసరాలపై ప్రత్యేక దృష్టి సారించి, అధికార యంత్రాంగంతో సమన్వయం చేస్తూ పనులు ప్రారంభించేలా పవన్ కళ్యాణ్ చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు.పిఠాపురం నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ముందంజలో నిలపాలనే లక్ష్యంతో ప్రతి పట్టణం, ప్రతి గ్రామానికి అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. పనులను పరిశీలించిన జనసేన నాయకులు సూర్యుడు చెరువు వద్ద జరుగుతున్న వాకింగ్ ట్రాక్, వాటర్ ట్యాంక్, డ్రైనేజీ తదితర అభివృద్ధి పనులను గొల్లప్రోలు జనసేన పార్టీ పట్టణ అధ్యక్షుడు మామిడాల సూరిబాబు ఆధ్వర్యంలో బస చిట్టిబాబు, బలిరెడ్డి గంగబాబు, తలారి శ్రీను తదితర నాయకులు శుక్రవారం పరిశీలించారు. నిర్మాణ పనుల్లో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, నిర్ణీత ప్రమాణాలకు అనుగుణంగా పనులు చేపట్టాలని సంబంధిత కాంట్రాక్టర్లకు సూచించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, జనసేనాని, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో పిఠాపురం నియోజకవర్గం అభివృద్ధి పథంలో వేగంగా ముందుకు సాగుతోందన్నారు. ముఖ్యంగా గొల్లప్రోలు పట్టణానికి అవసరమైన మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి పెట్టారని తెలిపారు. ప్రజల చిరకాల కోరిక అయిన సూర్యుడు చెరువు వాకింగ్ ట్రాక్‌కు రూ. 4.10 కోట్లతో పనులు ప్రారంభం కావడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మొగిలి వీరబాబు, వార్డు ఇన్‌చార్జిలు తలారి శ్రీనివాస్, బలిరెడ్డి నానిబాబు, పేకేటి సుబ్రహ్మణ్యం, నామాల రమేష్, మొగిలి రాజా, చేతులూరి అర్జున్ నాయుడు, అరిపి శీను, నందిపు రామకృష్ణ, లావా బాబు, తలారి కామరాజు తదితరులు పాల్గొన్నారు. సూర్యుడు చెరువు వాకింగ్ ట్రాక్, వాటర్ ట్యాంక్, డ్రైనేజీ తదితర పనులు ప్రారంభం కావడంతో గొల్లప్రోలు పట్టణ అభివృద్ధికి కొత్త ఊపు వచ్చిందని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.








# అల్లాహ్ కృపతో వర్షాలు సమృద్ధిగా కురవాలి

## - వైకాపా సమన్వయకర్త నిసార్ అహమ్మద్ ఆకాంక్ష

## - మస్జిద్-ఇ-అబు హనీఫాలో ప్రత్యేక ప్రార్థనలు

మదనపల్లె (ప్రజా సీమ) :

వర్షాలు సమృద్ధిగా కురవడం ద్వారా కరువు పరిస్థితులు వైదొలుగుతాయని,అల్లాహ్ దయతో వర్షాలు కురవాలని ముస్లింలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేయడం జరిగిందని మదనపల్లె వైయస్సార్ సిపి సమన్వయకర్త ఎస్.నిసార్ అహమ్మద్ తెలిపారు.పవిత్ర శుక్రవారం మదనపల్లె మున్సిపాలిటీ 3వ వార్డు మస్జిద్–ఇ –అబు హనీఫాలో ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్నారు.స్థానిక ముస్లింల ఆహ్వానం మేరకు ప్రత్యేక ప్రార్థనలకు హాజరైనారు.స్థానికులు,వైసిపి నాయకులు సాదర స్వాగతం పలికారు.అనంతరం అందరితో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.స్థానికులు,వైసిపి నాయకులతో సమావేశమై యోగక్షేమాలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా నిసార్ అహమ్మద్ మాట్లాడుతూ ఎల్‌నినో కారణంగా గతంలో ఎన్నడూ లేని వర్షభావ పరిస్థితులు ఏర్పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు.సకాలంలో వర్షాలు కురవాలని అల్లాహ్ ను వేడుకోవడం జరిగిందని తెలిపారు. మదనపల్లె నియోజకవర్గంలో ఎన్నడూ లేనివిధంగా నీటి సమస్య నెలకొందని,వేలాది ఎకరాలు బీడు భూములుగా మారాయని,వర్షాలు పడాలని,చెరువులు నిండి జలకళ సంతరించుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నిసార్ అహమ్మద్ తోపాటు నూరుల్లా,తాజ్ మహ మ్మద్, వసీం, రిహాన్,పెద్ద నూరుల్లా, జాకీర్, కరీ ముల్లా,ఇమాంషావలి,యూనస్,యూసుఫ్, ఎన్.నవాజ్,ఫక్రుద్దీన్,సత్తార్ భాయ్, యాసీన్, జబివుల్లా, సాదిక్, రియాజ్,నసీర్,జైనుద్దీన్,అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.



# ఓటరు జాబితాపై ప్రత్యేక ప్రచార దినాలు

## 22, 23, 29, 30 తేదీల్లో పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక కార్యక్రమాలు

పుల్లంపేట ప్రజాసీమ న్యూస్:

ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పుల్లంపేట మండలంలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఈ నెల 22, 23, 29, 30 తేదీల్లో ప్రత్యేక ప్రచార దినాలు (Special Campaign Days) నిర్వహించనున్నట్లు తహసీల్దార్, ఏఈఆర్ఓ పి. మురళీకృష్ణ తెలిపారు.ఈ ప్రత్యేక ప్రచార దినాల్లో అర్హత కలిగిన కొత్త ఓటర్లు ఫారం-6 ద్వారా ఓటరుగా నమోదు చేసుకోవచ్చని, ఓటరు జాబితా నుంచి పేరు తొలగించాల్సిన సందర్భంలో ఫారం-7, ఓటు వివరాల్లో మార్పులు, చిరునామా మార్పు తదితర అవసరాల కోసం ఫారం-8 ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.సంబంధిత ఆధార పత్రాలతో దరఖాస్తులను ఆన్‌లైన్‌లో సమర్పించడంతో పాటు, సంబంధిత బీఎల్ఓ (బూత్ స్థాయి



అధికారి) వద్ద కూడా అందజేయవచ్చని పేర్కొన్నారు. మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఓటరు జాబితాలో తమ పేరు, వివరాలను పరిశీలిం చుకోవాలని, అవసరమైన సవరణలు లేదా కొత్తగా నమోదు కోసం దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ సూచించారు.అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు అయ్యేలా ప్రజలు ఈ ప్రత్యేక ప్రచార దినాలను వినియోగించుకోవాలని ఆయన కోరారు.

# పసుపులేటి చలపతి నివాసంలో భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతం

## - కుటుంబంలో సంతరించుకున్న ఆధ్యాత్మిక శోభ

మదనపల్లె (ప్రజా సీమ) :

అన్నమయ్య జిల్లా,మదనపల్లె మండలం కురవంక పంచాయతీ మాజీ సర్పంచ్ పసుపులేటి చలపతి నివాసంలో శుక్రవారం వరలక్ష్మీ వ్రతాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.పసుపులేటి చలపతితోపాటు ఆయన భార్య,మాజీ సర్పంచ్ పార్వతి,కుమారుడు శశికుమార్, కోడలు లావణ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఇందులో భాగంగా వరలక్ష్మీ అమ్మవారికి విశేష పూజలు,నైవేద్యాలు సమర్పించి కుటుంబ సభ్యులు భక్తిశ్రద్ధలతో వ్రతాన్ని నిర్వహిం చారు. మదనపల్లె ప్రజలు, కురవంక గ్రామ ప్రజలు సుఖసం తోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు.ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ పసుపులేటి చలపతి మాట్లాడుతూ వరలక్ష్మీ వ్రతం ప్రతి కుటుంబంలో సిరిసంపదలు, సుఖశాం తులు వెల్లివిరి యాలని కోరుకునే పవిత్రమైన పండుగ అని అన్నారు. మదనపల్లె ప్రజలతోపాటు కురవంక గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతో జీవించాలని,ప్రతి కుటుంబంలో సిరిసంపదలు,ఆనందం నిండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు.కురవంక పంచాయతీలో ఐక్యత,ప్రశాంతత నెలకొని ప్రజలందరూ సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షించారు.ఈ పూజా కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధువులు,స్థానికులు పాల్గొన్నారు.



# గొల్లప్రోలులో వైభవంగా వరలక్ష్మీ వ్రత పూజలు

**--విజయదుర్గమ్మ ఆలయానికి పోటెత్తిన భక్తులు**

కాకినాడ జిల్లా (ప్రజా సీమ )

గొల్లప్రోలు,శ్రావణ మాసంలోని పవిత్రమైన వరలక్ష్మీ వ్రతం సందర్భంగా గొల్లప్రోలు పట్టణంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. పట్టణంలోని మెయిన్ రోడ్డుపై ఉన్న శ్రీ విజయదుర్గమ్మ అమ్మవారి ఆలయానికి శుక్రవారం భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తులు, ముఖ్యంగా మహిళలు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.వరలక్ష్మీ వ్రతాన్ని పురస్కరించుకుని ఆలయ అర్చకులు విజయదుర్గమ్మ అమ్మవారిని సర్వాంగ సుందరంగా అలంకరించారు. తెల్లవారుజాము నుంచే ప్రత్యేక అభిషేకాలు, పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. అమ్మవారి దర్శనం కోసం భక్తులు బారులు తీరారు.ఆలయ ప్రాంగణంలో మహిళలు పెద్ద సంఖ్యలో వరలక్ష్మీ వ్రత కల్ప పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. తోరాలు ధరించి, అమ్మవారికి నైవేద్యాలు సమర్పించారు.సందడిగా మారిన ఆలయ పరిసరాలు భక్తుల రాకతో విజయదుర్గమ్మ



ఆలయ పరిసరాలు సందడిగా మారాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు దర్శనం కోసం భక్తుల క పూజలు ముగించుకున్న భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తీర్థప్రసాదాలు, అన్నప్రసాదం పంపిణీ చేశారు.భక్తులకు ఎలాంటి



ఇబ్బందులు కలగకుండా ఆలయ నిర్వాహకులు, ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. శ్రావణ శుక్రవారం సందర్భంగా విజయదుర్గమ్మ ఆలయంలో జరిగిన వరలక్ష్మీ వ్రత వేడుకలతో గొల్లప్రోలు పట్టణమంతా భక్తి భావంతో మురిసిపోయింది.

# విభజన సమస్యలపై సిఎం చంద్రబాబు ప్రస్తావించడం హర్షణీయం

**- ఏపిసిసి మీడియా ఛైర్మన్ డా.తులసిరెడ్డి**

వేంపల్లె ప్రజాసీమ:



రాష్ట్ర విభజన జరిగి 12 ఏళ్లు దాటిన ఇప్పటికీ పరిష్కారం కాలేదని ఏపి సిఎం చంద్రబాబు ప్రస్తావించడం హర్షణీయం అని ఏపిసిసి మీడియా ఛైర్మన్ డా.తులసిరెడ్డి అన్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా అధ్యక్షతన తమిళనాడులోని మహాబలిపురంలో జరిగిన దక్షిణాది రాష్ట్రాల ప్రాంతీయ మండల సమావేశంలో విభజన సమస్యలపై మాట్లడంపై తులసిరెడ్డి అభినందించారు. ఇప్పటికైనా సిఎం చంద్రబాబు వాస్తవాలు చెప్పారని అభిప్రాయం వ్యక్తం చేశారు. రాష్ట్ర విభజన సందర్భంగా అప్పటి కేంద్రంలోని యూపిఏ ప్రభుత్వం నవ్యాంధ్రకు అనేక వరాలు ప్రకటించిందన్నారు. ప్రత్యేకహోదా, రాయలసీమ, ఉత్తరాంధ్రకు ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీ, కడప స్టీల్ ప్లాంట్, కొత్త ఓడరేవు, విశాఖ, విజయవాడ మెట్రో రైలు, పారిశ్రామిక కారిడార్ తదితర అంశాలపై కేంద్రం అమలు దిశగా ప్రకటించినట్లు తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఉంటే పై సమస్యలన్నీ పరిష్కారమై ఉండేవని, నవ్యాంధ్ర, స్వర్ణాంధ్ర అయి ఉండదన్నారు. కేంద్రంలోని మోడి ప్రభుత్వం ఏపి రాష్ట్రానికి సంబంధించి ఆ సమస్యలన్నీ వీలైనంత త్వరగా పరిష్కరించాలని తులసిరెడ్డి విజ్ఞప్తి చేశారు.

# సమస్య పరిష్కారానికి పెద్ద పీట

**చమర్తి జగన్ మోహన్ రాజు**

రాజంపేట,ప్రజా సీమ;

ప్రజల సమస్యలను తెలుసుకుని, వాటిని క్షేత్రస్థాయిలో పరిష్కరించడమే తమ ప్రథమ కర్తవ్యమని తెలుగుదేశం పార్టీ రాజంపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు పేర్కొన్నారు. రాజంపేటలోని నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్‌లో ఆయన స్వయంగా ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చిన ప్రజలు తమ సమస్యలను, వినతులను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన అనంతరం, ఆయన వెంటనే సంబంధిత శాఖల అధికారులతో ఫోన్లో మాట్లాడి సమస్యల తీవ్రతను వివరించారు. అర్జీదారుల సమస్యలను జాప్యం లేకుండా త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రజల కష్టాలను స్వయంగా తెలుసుకుని పరిష్కరించేందుకు ప్రతి శుక్రవారం నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో ప్రజా దర్బార్ అందుబాటులో ఉంటుందని తెలిపారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం నేరుగా వచ్చి విన్నవించుకోవచ్చని, ప్రజా సంక్షేమం మరియు నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాజంపేట మండల అధ్యక్షుడు మేడికొండ రవికుమార్ నాయుడు, పార్లమెంటరీ అధికార ప్రతినిధి దొంతం శివప్రసాద్, సింగిల్ విండో ఛైర్మన్ ముల్లగూరి సుబ్రహ్మణ్యం నాయుడు, క్లస్టర్ పాటి వెంకటేశ్వర్లు,సీనియర్ నాయకులు సంజీవ్ నాయుడు, డాక్టర్ నవీన్, కోవూరు సుబ్రహ్మణ్యం నాయుడు, కళాధర్, రేవూరి నరసింహ, యూనిట్ ఇంచార్జ్ మహమ్మద్ అలీ తదితరులు పాల్గొన్నారు.





# చమర్తి నా మజాకా

## గంటల వ్యవధిలోనే పరిష్కారం

రాజంపేట,(ప్రజా సీమ)

చెప్పడం కాదు, చేసి చూపించడమే తమ నైజమని రాజంపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ చమర్తి జగన్‌మోహన్ రాజు మరోసారి నిరూపించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో తనదైన శైలిలో మెరుపు వేగంతో స్పందిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారు.రాజంపేట బైపాస్ రోడ్డు నుంచి చక్రాల మడుగు వరకు ఉన్న ప్రధాన డ్రైనేజీ కాలువలో భారీగా చెత్తాచెదారం, పూడిక పేరుకుపోవడంతో మురుగునీటి ప్రవాహం పూర్తిగా నిలిచిపోయింది. దీంతో దుర్వాసన వెదజల్లుతూ, స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ తీవ్ర సమస్యను స్థానికులు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ చమర్తి జగన్‌మోహన్ రాజు దృష్టికి తీసుకెళ్లారు.మునిసిపల్ యంత్రాంగాన్ని రంగంలో దించిన చమర్తి:సమస్య తీవ్రతను అర్థం చేసుకున్న జగన్‌మోహన్ రాజు ఏమాత్రం ఆలస్యం చేయకుండా తక్షణమే స్పందించారు. అధికారులను, సిబ్బందిని సమన్వయం చేస్తూ ఘటనా స్థలానికి జేసీబీ యంత్రాలను తరలించారు. యుద్ధప్రాతిపదికన కాలువలోని వ్యర్థాలను, పూడికను పూర్తిగా తొలగించి, ఇతర ప్రాంతాలకు తరలించేలా చర్యలు చేపట్టారు.సమస్య దృష్టికి వచ్చిన కొద్ది గంటల వ్యవధిలోనే పనులు పూర్తి చేయించి, మురుగునీటి ప్రవాహం సజావుగా సాగేలా చూడటంతో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మాటలకే పరిమితం కాకుండా, చేతల్లో వేగం చూపిస్తూ ప్రజా సమస్యలను పరిష్కరిస్తున్న చమర్తి జగన్‌మోహన్ రాజు చొరవకు ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.












# గొల్లప్రోలులో వైభవంగా వరలక్ష్మీ వ్రత పూజలు

**--విజయదుర్గమ్మ ఆలయానికి పోటెత్తిన భక్తులు**

కాకినాడ జిల్లా (ప్రజా సీమ )

గొల్లప్రోలు,శ్రావణ మాసంలోని పవిత్రమైన వరలక్ష్మీ వ్రతం సందర్భంగా గొల్లప్రోలు పట్టణంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. పట్టణంలోని మెయిన్ రోడ్డుపై ఉన్న శ్రీ విజయదుర్గమ్మ అమ్మవారి ఆలయానికి శుక్రవారం భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తులు, ముఖ్యంగా మహిళలు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.వరలక్ష్మీ వ్రతాన్ని పురస్కరించుకుని ఆలయ అర్చకులు విజయదుర్గమ్మ అమ్మవారిని సర్వాంగ సుందరంగా అలంకరించారు. తెల్లవారుజాము నుంచే ప్రత్యేక అభిషేకాలు, పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. అమ్మవారి దర్శనం కోసం భక్తులు బారులు తీరారు.ఆలయ ప్రాంగణంలో మహిళలు పెద్ద సంఖ్యలో వరలక్ష్మీ వ్రత కల్ప పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. తోరాలు ధరించి, అమ్మవారికి నైవేద్యాలు సమర్పించారు. తమ ముత్తైదువ తనం, కుటుంబ సౌభాగ్యం, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు ప్రసాదించాలని అమ్మవారిని ప్రార్థించారు.సందడిగా మారిన ఆలయ పరిసరాలుభక్తుల రాకతో విజయదుర్గమ్మ ఆలయ పరిసరాలు సందడిగా మారాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు దర్శనం కోసం భక్తుల క పూజలు ముగించుకున్న భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తీర్థప్రసాదాలు, అన్నప్రసాదం పంపిణీ చేశారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ నిర్వాహకులు, ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. శ్రావణ శుక్రవారం సందర్భంగా విజయదుర్గమ్మ ఆలయంలో జరిగిన వరలక్ష్మీ వ్రత వేడుకలతో గొల్లప్రోలు పట్టణమంతా భక్తి భావంతో మురిసిపోయింది.






# పిఠాపురం వసతి గృహాల్లో విద్యార్థుల సమస్యలపై ప్రత్యక్ష పరిశీలన

**విద్యార్థులతో నేరుగా మాట్లాడి సమస్యలపై ఆరా..**

**నాణ్యమైన భోజనం, తాగునీరు, వసతి సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి ఫైవ్ కమిటీ సభ్యులు ఓదూరి కిషోర్.**

కాకినాడ జిల్లా ( ప్రజా సీమ )

పిఠాపురం ఎమ్మెల్యే, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఫైవ్ మాన్ కమిటీ సభ్యుడు ఓదూరి కిషోర్ శుక్రవారం పిఠాపురంలోని సాంఘిక సంక్షేమ సమీకృత బాలికల వసతి గృహం, బాలల వసతి గృహాలను ప్రత్యక్షంగా పరిశీలించారు.ఈ సందర్భంగా వసతి గృహాల్లో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై నేరుగా వారితో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ముఖ్యంగా నాణ్యమైన భోజనం, స్వచ్ఛమైన తాగునీరు, వసతి సౌకర్యాలు, పారిశుద్ధ్యం తదితర అంశాలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు, వారికి అవసరమైన సౌకర్యాలను తెలుసుకుని, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై పరిశీలన చేశారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వసతి గృహాల్లో నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు.ఈ సందర్భంగా ఓదూరి కిషోర్ మాట్లాడుతూ.. యువత, విద్యార్థుల సంక్షేమం, వారి భవిష్యత్తు కోసం ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని తెలిపారు. విద్యార్థుల సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకుని, వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.విద్యార్థులకు మెరుగైన వసతి, నాణ్యమైన భోజనం,




స్వచ్ఛమైన తాగునీరు, అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు అందేలా



నిరంతరం పర్యవేక్షణ కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు.

# ఇరుముడి ఎమోషనల్ డ్రామా



ఇరుముడి ఎమోషనల్ డ్రామా

రవితేజ హీరోగా 'ఇరుముడి' అనే టైటిల్ ప్రకటించినప్పటి నుంచే ఈ సినిమాపై అంచనాలు నెలకొన్నాయి. ఆ అంచనాలకు తగ్గట్టుగానే ఇందులోని పాటలు, ట్రైలర్‌లో చూపించిన ఫ్యామిలీ ఎమోషన్, థ్రిల్లర్ ఎలిమెంట్స్ సినిమాపై అంచనాలను పెంచాయి. కచ్చితంగా రవితేజకి ఇది కమ్‌బ్యాక్ సినిమా అవుతుందని అందరూ భావించారు. పీలేరు ప్రాంతంలో త్రినాథ్(రవితేజ) ఆటో నడుపుతూ, అరటిపళ్ల వ్యాపారం చేస్తూ కూతురు మణెమ్మ(నక్షత్ర), భార్య కావేరి(ప్రియా భవానీ శంకర్)తో ఆనందంగా జీవిస్తుంటాడు. ఆ ప్రాంతంలో అందరి ఆడపిల్లలని తన కూతురులానే చూస్తుంటాడు. తనకు మద్యం అలవాటు ఉంటుంది. కాకపోతే అయ్యప్ప స్వామి మాలలో ఉన్నప్పుడు మాత్రం మందు జోలికి వెళ్లడు. అదే ప్రాంతంలో పదో తరగతి చదువుతున్న ఓ విద్యార్థిని అనూహ్యంగా చనిపోతుంది. ఆ మరణం వెనుక ఉన్నది ఎవరు? ఈ చావు త్రినాథ్ కుటుంబాన్ని ఎలా ప్రభావితం చేసిందనేది మిగతా కథ. తెలుగులో చాలా క్రైమ్ థ్రిల్లర్స్ వచ్చాయి. కాకపోతే కుటుంబ, అయ్యప్ప మాల నేపథ్యంలో ఒక ఎమోషనల్ థ్రిల్లర్‌గా 'ఇరుముడి' ప్రత్యేకంగా కనిపిస్తుంది. సినిమా కథ ప్రారంభం ఓ స్కూల్లో టీచర్ సస్పెండ్ అవడంతో మొదలవుతుంది. ఆ తర్వాత కుటుంబం, మణెమ్మతో ఉన్న ఎమోషనల్ బాండింగ్‌ను ఎస్టాబ్లిష్ చేయడానికి కొంత సమయం పడుతుంది. ఎప్పుడైతే పదో తరగతి చదువుతున్న ఓ అమ్మాయి అనూహ్యంగా చనిపోతుందో, అక్కడి నుంచి కథలో ఉత్కంఠ పెరుగుతుంది. అది విరామానికి వచ్చేసరికి ప్రేక్షకుల్లో మరింత ఆసక్తి, ఎమోషన్ కలిగిస్తుంది. ఈ కథను దర్శకుడు హ్యాండిల్ చేసిన తీరు ఆకట్టుకుంటుంది. కథలో మంచి ట్విస్టులు రాసుకున్నారు. ఒక హార్ట్ టచింగ్ ఎమోషనల్ ఫ్యామిలీ డ్రామాగా కథను దర్శకుడు శివ నిర్వాణ నడిపించారు. అదే సమయంలో ఒక బలమైన సందేశం కూడా ఇచ్చారు. ఆ సందేశం కచ్చితంగా గుర్తుపెట్టుకుని పాటించదగ్గదిగా ఉంటుంది. రవితేజ తన మాస్ ఇమేజ్‌ను పక్కన పెట్టి పూర్తిగా ఎమోషనల్ క్యారెక్టర్‌లో నటించారు. త్రినాథ్ పాత్రలో ఆయన పెర్ఫార్మెన్స్ చాలా కొత్తగా ఉంటుంది. ఒకవైపు ఎమోషనల్ తండ్రిగా, మరోవైపు మద్యానికి బానిసైన వ్యక్తిగా, అయ్యప్ప మాల వేసుకున్న భక్తుడిగా, చివర్లో ఒక తండ్రిగా.. తన పాత్రలో చాలా వేరియేషన్స్ ఉన్నాయి. ఆ వేరియేషన్స్ అన్నింటినీ రవితేజ చాలా పరిణతితో కనబరిచారు. అలాగే మణెమ్మ పాత్రలో చేసిన బేబీ నక్షత్ర పాత్ర కూడా చాలా ఎమోషనల్‌గా ఉంటుంది. రవితేజ భార్య పాత్రలో కనిపించిన ప్రియా భవానీ శంకర్ పోషించిన కావేరి పాత్ర కూడా చాలా హుందాగా ఉంటుంది. ఆ పాత్ర ఈ సినిమాకు కావాల్సిన ఎమోషన్‌ను యాడ్ చేసింది. గురుస్వామి పాత్రలో చేసిన సాయికుమార్ పాత్ర ఆయనకు చాలా కొత్తగా, అదే సమయంలో ప్రభావవంతంగా ఉంటుంది. సెకండ్ హాఫ్‌లో ఆ పాత్రకు దర్శకుడు రాసుకున్న ఒక మలుపు కూడా కథకు బలాన్ని చేకూర్చింది. అలాగే అజయ్ ఘోష్ పాత్ర కూడా కావాల్సిన క్యూరియాసిటీని పెంచింది. మిగతా నటీనటులు పరిధి మేరకు కనిపించారు. సీలేరు ప్రాంతంలో తీసిన చిత్రమిది. అన్ని ఒరిజినల్ లొకేషన్స్ కావడంతో కథ నిజంగా అక్కడే జరుగుతున్నట్టుగా అనుభూతిని కలిగించింది. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాణ విలువలు కథకు తగ్గట్టుగా ఉన్నాయి.

# వందకోట్ల క్లబ్బులోకి డిసి మూవీ

**టాలెంటెడ్ డైరెక్టర్ అరుణ్ మాథేశ్వరన్ దర్శకత్వంలో, ప్రముఖ దర్శకుడు లోకేష్ కనగరాజ్ ప్రధాన పాత్రలో నటించిన 'డీసీ' సినిమా బాక్సాఫీస్ వద్ద సరికొత్త చరిత్ర సృష్టిస్తోంది.**

సన్ పిక్చర్స్ పతాకంపై కళానిధి మారన్ నిర్మించిన ఈ రొమాంటిక్ యాక్షన్ థ్రిల్లర్ చిత్రం, విడుదలైన మొదటి రోజు నుంచే ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందనను సొంతం చేసుకుంటూ దూసుకెళ్తోంది. విడుదలైన కొద్ది రోజుల్లోనే భారీ వసూళ్లతో ప్రపంచవ్యాప్తంగా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాస్తున్న ఈ చిత్రం తాజాగా రూ. 100 కోట్ల క్లబ్‌లో చేరింది. దీంతో దర్శకుడిగా సత్తచాటిన లోకీ నటుడిగా కూడా తన సత్తా ఏంటో నిరూపించుకున్నాడు. శరత్ చంద్ర చటోపాధ్యాయ క్లాసిక్ నవల 'దేవదాస్' స్ఫూర్తితో, అరుణ్ మాథేశ్వరన్ తనదైన మాస్ అండ్ రా యాక్షన్ శైలిలో తెరకెక్కించిన ఈ చిత్రం టాలీవుడ్ మరియు కోలీవుడ్ సర్కిల్స్‌లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ చిత్రంలో దేవదాస్ పాత్రలో లోకేష్ కనగరాజ్ తన తొలి నటనతోనే విమర్శకుల ప్రశంసలు అందుకోగా, చంద్ర పాత్రలో వామికా గబ్బి మరియు మరో ప్రధాన పాత్రలో సంజనా కృష్ణమూర్తి నటన సినిమాకే ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. ముఖ్యంగా రాక్ స్టార్ అనిరుధ్ రవిచందర్ అందించిన ఉత్కంఠ భరితమైన నేపథ్య సంగీతం, ముకేష్ జి సినిమాటోగ్రఫీ, ప్రసన్న జి.కె ఎడిటింగ్ ఈ సినిమా స్థాయిని విపరీతంగా పెంచేశాయి.

# నటి షావుకారు జానకి మృతి




తెలుగు చిత్రపరిశ్రమలో విషాదం చోటుచేసుకుంది. ప్రముఖ సీనియర్ నటి షావుకారు జానకి కన్నుమూశారు. వృద్ధాప్య సంబంధిత అనారోగ్య సమస్యల కారణంగా శుక్రవారం ఆమె మృతి చెందారు. షావుకారు జానకి ఇటీవల తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. కుటుంబసభ్యులు ఆమెను చెన్నైలోని కావేరి ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ 94 ఏళ్ల వయసులో శుక్రవారం మధ్యాహ్నం 2 గంటల ప్రాంతంలో ఆమె తుది శ్వాస విడిచారు. షావుకారు జానకి మరణంపై నడిగర్ సంఘం అధ్యక్షుడు నాజర్ అధికారిక ప్రకటన విడుదల చేశారు. షావుకారు జానకి భౌతికకాయాన్ని శుక్రవారం సాయంత్రం 5 గంటలనుంచి తేనామ్‌పేట్‌లోని సెనోటాఫ్ రోడ్‌లో.. అభిమానులు, స్నేహితులు, చిత్ర పరిశ్రమకు చెందిన వారు నివాళులు అర్పించటం కోసం ఉంచుతామని తెలిపారు. టేకుమళ్ల జానకి 1931 డిసెంబర్ 12వ తేదీన తూర్పు గోదావరి జిల్లా రాజమండ్రిలో జన్మించారు. విజయవారి 'షావుకారు' సినిమాతో 1950లో జానకి సినీరంగ ప్రవేశం చేశారు. మొదటి సినిమా పేరునే తన ఇంటి పేరుగా మార్చుకున్నారు. 'షావుకారు' జానకిగా పాపులర్ అయ్యారు. జానకి తెలుగు, తమిళ, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో దాదాపు 380 చిత్రాలలో నటించారు. ఆమె చివరగా 2023లో వచ్చిన 'అన్నీ మంచి శకునములే' సినిమాలో కనిపించారు. భారతీయ చలనచిత్ర పరిశ్రమ మరో గొప్ప దిగ్గజాన్ని కోల్పోయింది. నాలుగు తరాల ప్రేక్షకులను తన అద్భుతమైన అభినయంతో మంత్రముగ్ధులను చేసారు. వయోభారంతో పాటు శ్వాసకోశ సంబంధిత అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆమెను కుటుంబ సభ్యులు కొద్ది రోజుల క్రితం చెన్నైలోని కావేరి ఆసుపత్రిలో చేర్పించారు. అక్కడ ఐసీయూలో వెంటిలేటర్‌పై చికిత్స పొందుతూ ఆమె పరిస్థితి విషమించడంతో శుక్రవారం మధ్యాహ్నం 1:59 గంటలకు కన్నుమూసినట్లు వైద్యులు వెల్లడించారు. ఆమె మరణవార్తతో తెలుగు, తమిళ, కన్నడ సినీ పరిశ్రమల్లో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి. కేవలం నాయికగానే కాకుండా, క్యారెక్టర్ ఆర్టిస్టుగా, ప్రతినాయక ఛాయలున్న పాత్రల్లోనూ వైవిధ్యం చాటుకుని తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు. కళారంగానికి ఆమె అందించిన అమూల్యమైన సేవలను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం 2022 సంవత్సరంలో దేశ అత్యున్నత పౌర పురస్కారాలలో ఒకటైన ప్రతిష్టాత్మక 'పద్మశ్రీ' అవార్డుతో ఆమెను ఘనంగా సత్కరించింది. ఆమె మృతి పట్ల పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తున్నారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ సోషల్ మీడియా వేదికగా నివాళులు అర్పిస్తున్నారు.


# హాయ్ చిత్రం ట్రైలర్ విడుదల

లేడీ సూపర్ స్టార్ నయనతార, టాలెంటెడ్ యంగ్ హీరో కవిన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న రొమాంటిక్ డ్రామా మూవీ 'హాయ్'. ప్రముఖ గీత రచయిత విష్ణు ఎడవన్ చిత్రంతో దర్శకుడిగా పరిచయమవుతున్నారు. ఆగస్టు 28న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా భారీ ఎత్తున థియేటర్లలో విడుదల కాబోతుండగా తాజాగా ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. తమిళంతో పాటు తెలుగు ట్రైలర్‌ను వదిలింది. ఈ ట్రైలర్ ఫుల్ లవ్, ఫన్ మరియు ఎమోషన్స్‌తో ఆకట్టుకునేలా ఉంది. ప్రేమ వివాహాల కోసం ప్రయత్నించి విఫలమయ్యే సామాన్యుడిగా కవిన్ ఇందులో కనిపించగా, ఆయనకు దేవసేన పాత్రలో నటిస్తున్న నయనతార ఎదురుకావడం జరుగుతుంది. సంప్రదాయాలకు భిన్నంగా ఉండే ఒక స్వతంత్ర భావాలున్న మహిళగా నయనతార లుక్ చాలా ఆకర్షణీయంగా ఉంది. అనుకోని పరిస్థితుల నేపథ్యంలో వీరిద్దరికీ పెళ్లి జరగడం, ఆ తర్వాత వారి మధ్య జరిగే మనస్పర్థలు, భావోద్వేగాలు ఈ సినిమా ప్రధాన కథాంశంగా ట్రైలర్ ద్వారా తెలుస్తోంది. కవిన్, నయనతార ఆన్-స్క్రీన్ కెమిస్ట్రీ చాలా ఫ్రెష్‌గా ఉండి సినిమాపై అంచనాలను పెంచుతోంది. ఇక ఈ చిత్రంలో నయనతార, కవిన్‌లతో పాటు కే. భాగ్యరాజ్, ప్రభు, రాధికా శరత్‌కుమార్ వంటి దిగ్గజ నటీనటులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ సినిమాకు జెన్ మార్టిన్ సంగీతం అందిస్తుండగా, రాజేష్ శుక్లా సినిమాటోగ్రఫీ బాధ్యతలు నిర్వర్తించారు. జి స్టూడియోస్ సౌత్, రౌడీ పిక్చర్స్ మరియు సెవెన్ స్క్రీన్ స్టూడియోస్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించాయి.



# హిందూ-ముస్లిం మైండ్‌సెట్ వీడండి.. షర్మిలా టాగూర్ వ్యాఖ్యలపై కంగనా రనౌత్ మండిపాటు

వందేమాతరం అంశంపై బాలీవుడ్ సీనియర్ నటి షర్మిలా టాగూర్ చేసిన వ్యాఖ్యలపై బాలీవుడ్ నటి, ఎంపీ కంగనా రనౌత్ తీవ్రంగా స్పందించారు. 'వందేమాతరం' గేయాన్ని కేవలం మొదటి రెండు చరణాలకే పరిమితం చేయాలనే షర్మిలా టాగూర్ సూచనను ఆమె తప్పుపట్టారు. ఈ సందర్భంగా హిందూ-ముస్లిం మైండ్‌సెట్ నుంచి ప్రతి ఒక్కరూ బయటకు రావాలని కంగనా హితవు పలికారు. కళను, సాహిత్యాన్ని మతపరమైన కోణంలో మాత్రమే చూడటం సరికాదని ఆమె అభిప్రాయపడ్డారు. షర్మిలా టాగూర్ ఇటీవల ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతునోభావాలను దృష్టిలో ఉంచుకుని.. ఇంతకుముందు కొనసాగించినట్లే వందేమాతరం తే సంకుచితంగా ఉండటం నాకు షాక్‌కు గురిచేసింది. కవితల్లో లేదా పాటల్లో వచ్చే పదాలు కేవలం రూపకాలు . ఒక కవి లేదా కళాకారుడు ఊహాజనిత పదాలను, సాటిలేని పోలికలను అద్భుత ప్రభావం కోసం ఉపయోగిస్తాడు" అని పేర్కొన్నారు.





## ఆదిత్యరాయ్ మూవీలో

# భాగ్యశ్రీ భోర్సే

టాలీవుడ్‌లో తన అందం, నటనతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న యంగ్ హీరోయిన్ భాగ్యశ్రీ బోర్సేకు సంబంధించిన ఓ బాలీవుడ్ వార్త తాజాగా ఆసక్తికరంగా మారింది. బాలీవుడ్ స్టార్ హీరో ఆదిత్య రాయ్ కపూర్, దర్శకుడు మిలాప్ జవేరీ కాంబినేషన్‌లో తెరకెక్కనున్న భారీ యాక్షన్ లవ్‌స్టోరీలో భాగ్యశ్రీ హీరోయిన్‌గా ఎంపికైందంటూ గత కొద్దిరోజులుగా జోరుగా ప్రచారం జరిగింది. అయితే ఈ వార్తలపై తాజాగా బాలీవుడ్ నిర్మాణ సంస్థ టీ-సిరీస్ స్పందించింది. ఈ ప్రచారాన్ని టీ-సిరీస్ ప్రతినిధులు అధికారికంగా ఖండించారు. ఈ సినిమాలో భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా నటిస్తోందన్న వార్తల్లో ఎలాంటి నిజం లేదని స్పష్టం చేశారు. సినిమాలో హీరోయిన్‌గా ఎవరు నటించబోతున్నారనే విషయాన్ని త్వరలోనే అధికారికంగా వెల్లడిస్తామని తెలిపారు. ఆదిత్య రాయ్ కపూర్, మిలాప్ జవేరీ కాంబినేషన్‌లో తెరకెక్కనున్న ఈ ప్రాజెక్ట్‌పై ప్రస్తుతం భారీ అంచనాలు ఉన్నాయి. ప్రేమ, యాక్షన్, ఎమోషన్స్ మేళవింపుతో ఈ చిత్రాన్ని రూపొందించనున్నట్లు దర్శకుడు మిలాప్ జవేరీ గతంలో వెల్లడించారు. ప్రేమకథలను తెరకెక్కించడంలో తనదైన శైలిని చూపించిన మిలాప్ జవేరీ.. 'మర్జావాన్', 'ఏక్ దివానే కీ దివానియత్' వంటి సినిమాలతో గుర్తింపు తెచ్చుకున్నారు. ఈసారి ఆదిత్య రాయ్ కపూర్‌తో మరింత ఇంటెన్స్ లవ్‌స్టోరీని తెరకెక్కించేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. భాగ్యశ్రీ బోర్సేకు బాలీవుడ్ కొత్తేమీ కాదు. 'యారియాన్ 2', 'చందు ఛాంపియన్' వంటి చిత్రాల్లో చిన్న పాత్రల్లో కనిపించిన ఆమె.. హీరోయిన్‌గా మాత్రం ఇప్పటివరకు పెద్ద ప్రాజెక్ట్‌లో అవకాశం దక్కించుకోలేదు. ఆదిత్య రాయ్ కపూర్ సినిమా ద్వారా బాలీవుడ్‌లో హీరోయిన్‌గా గ్రాండ్ ఎంట్రీ ఇస్తుందంటూ వచ్చిన వార్తలు కూడా ఇప్పుడు అవాస్తవంగా తేలాయి. భాగ్యశ్రీ బోర్సే రవితేజ నటించిన 'మిస్టర్ బచ్చన్' సినిమాతో టాలీవుడ్‌లోకి హీరోయిన్‌గా అడుగుపెట్టింది. తొలి సినిమాతోనే తన గ్లామర్‌తో పాటు నటనతోనూ తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఆ తర్వాత వరుస అవకాశాలు ఆమె తలుపు తట్టాయి. దుల్కర్ సల్మాన్, రానా దగ్గుబాటి, సముద్రఖని కీలక పాత్రల్లో నటించిన తమిళ చిత్రం 'కాంత' లోనూ భాగ్యశ్రీ నటించింది. ఈ సినిమాలో ఆమె నటనకు మంచి స్పందన లభించింది. అక్కినేని అఖిల్ నటించిన 'లెనిన్' చిత్రంలోనూ భాగ్యశ్రీ హీరోయిన్‌గా కనిపించింది. ప్రస్తుతం కోలీవుడ్ స్టార్ హీరో శివ కార్తికేయన్



Published BY B Ramasubba Reddy, PRINTED AT VSAR PUBLICATIONS, DOOR NO. 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002, PUBLISHED AT 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002 EDITOR: B Ramasubba Reddy, RNI NO: APTEL/26/A0819, Cell: 9515583664 Email: svscollegerjpt@gmail.com. Owner: Vasantha Lakshmi Narasamma